సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం
8 జనవరి 2017

మినీ సార్వత్రిక సంగ్రామంలో గెలుపెవరిది











చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

పెద్దనోట్ల రద్దు ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ విప్లవం సృష్టించినట్లే భుజాలు చరుచుకుంటున్నారు. నోట్ల రద్దు ద్వారా నిజంగానే నల్లధనం తుడిచి పెట్టుకు పోయిందా? నకిలీ నోట్ల బెడద తగ్గిందా? టెర్రరిజాన్ని రూపు మాపడంలో నోట్ల రద్దు ఫలించిందని భావించవచ్చా? నోట్ల రద్దు దేశానికి ఎంతవరకూ మేలు చేస్తుంది?

దేశంలో రాజకీయ నాయకులు, ప్రభుత్వాల వ్యవహారశైలిలో మార్పు వచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ సర్కారే కాదు కేంద్రంలో ఏ ప్రభుత్వమైనా తాము తీసుకున్న కఠినమైన చర్య విఫలమైనా అంగీకరించేందుకు సిద్ధంగా లేదు. సహజంగానే ప్రధాని నరేంద్ర మోడీ అంగీకరించడు. నల్లధనం నిర్మూలనకు సమగ్రమైన వ్యూహం, చిత్తశుద్ధితో కూడిన కఠిన చర్యలు అవసరం. పెద్దనోట్ల రద్దు ఒక అవకాశం మాత్రమే. దీని వల్ల నల్లధనం దేశంలో పూర్తిగా తుడిచి పెట్టుకుపోతుందను కోవడం భ్రమే. నల్లధనం సమస్య మనదేశంలోనే కాదు అన్ని దేశాలలోనూ ఉన్న సమస్య ఇది. అది ఏమేరకు ఉన్నదో ఆయా ప్రభుత్వాలే నిర్ధారించుకోవాలి. నల్లధనకుబేరులను దెబ్బ తీసేందుకు తీసుకున్న చర్యల కారణంగా నల్లధనం ఉన్నవారికీ, లేనివారికీ కూడా కష్టాలు తప్పవు. నవంబర్ 8 తరువాత సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వాళ్లు కష్టాలకు గురైన విషయం చూశాం కదా. కేవలం నల్ల డబ్బు ఉన్న వారినే ఎంచుకుని వారిపైనే దాడి చేసే వ్యవస్థ మనదేశంలో ఇంకా రూపొందలేదు. ఇక పాక్ ప్రేరేపిత టెర్రరిజంను చావు దెబ్బ తీసేందుకు, చొరబాట్లను అడ్డుకునేందుకు నోట్ల రద్దు తోడ్పడుతుందని కొందరు భావించి ఉండవచ్చు. కానీ, సరిహద్దులనుంచి చొరబాట్లు తగ్గలేదు. భారతస్థావరాలపై లష్కర్ తోయిబా , జైషే మహమ్మద్ వంటి సంస్థల దాడులు తగ్గలేదు. ఈ సమస్యకు పెద్దనోట్ల రద్దు పరిష్కారం కాదని దాదాపు నిర్ధారణ అయినట్లే కనిపిస్తున్నది. నోట్ల రద్దు వల్ల ఎంత మేరకు లాభం కలిగింది, దేశానికి ఏ మేరకు లబ్ధి చేకూరింది అన్నది తేలేందుకు కొద్ది కాలం పడుతుంది. ప్రస్తుతం 90 శాతం మంది ప్రజలు కష్టపడడంతో నోట్లరద్దు వల్ల దేశానికి నష్టమే జరిగిందన్న ప్రతిపక్షాల వాదనను పూర్తిగా అంగీకరించలేం.

కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ విషయంలో ప్రధాని నరేంద్రమోడీ చాలా చులకనగా చూస్తున్నారని అనిపిస్తున్నది. రాహుల్ సంధించిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. అవి అర్థం లేని ప్రశ్నలని సర్కార్ కొట్టి వేస్తున్నది. ఇది ఎంతవరకూ సమంజసం?

కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, రాహుల్ గాంధీ ప్రశ్నలకు సమాధాన మివ్వాలి. నవంబర్ 8న నోట్ల రద్దుకు మూడు నెలల ముందు నుంచి బ్యాంకులలో ఎవరెవరు రూ. 50 లక్షల కన్నా ఎక్కువ డిపాజిట్‌చేశారు. వారి పేర్లు ఏమిటో, అలాంటి ప్రజల జాబితా బహిరంగంగా ప్రకటించాలని రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. నోట్ల రద్దు విషయం చాలా మందికి, ముఖ్యంగా అధికార పార్టీ నాయకులకు, ఆ పార్టీలతో సంబంధం ఉన్న బడా పారిశ్రామిక వేత్తలకు ముందే లీక్ అయిందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు కేంద్రం సమాధానం చెప్పి తీరాలి. సమాధానం దాటి వేయడం వల్ల ప్రధాని నిజాయితీపై ప్రజల్లో అనుమానాలు తలెత్తే ప్రమాదం ఉంది. ఈ 50 రోజుల్లో ఎంత మేరకు నల్లధనం తవ్వి తీశారన్న రాహుల్ ప్రశ్నకు సమాధానం ఇవ్వాలంటే మరి కొంత సమయం పట్టవచ్చు. అన్ని బ్యాంకులు తమ వద్ద డిపాజిట్ అయిన నోట్లను లెక్కకట్టి రిజర్వుబ్యాంక్‌కు జాబితాలు పంపాలి. రిజర్వు బ్యాంక్ అధికారులు వాటిలో కోట్లాది రూపాయలు డిపాజిట్ చేసిన వారందరి లెక్కలూ తీసి, వాటిలో వైట్ ఎంత ? బ్లాక్ ఎంత? అని తేల్చే టప్పడికి నెలలు పట్టవచ్చు.

ప్ర: నోట్ల రద్దుతో ముందు ముందు ప్రయోజనాలు ఎన్ని ఉన్నా...ప్రస్తుతం మాత్రం ఎక్కువగా అతివలు కష్టాలపాల వుతున్నారు. ఢిల్లీ పెద్దలకు ఇవన్నీ చిన్న విషయాలు...దానికి తోడు చంద్రబాబులాంటి బాధ్యతాయుత నేతలు కూడా పెద్ద నోట్లను తానే రద్దుచేయించినట్లు గొప్పగా చెప్పుకుంటున్నా రు...నగదు రహిత లావాదేవీలకు రమ్మని చాలా ఈజీగా సూచనలు ఇస్తున్నారు...ఇవన్నీ అమలులో సాధ్యమయ్యేవే నా?

-ఎన్.గోపీకిషన్, సురారం

జ: బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉండే పెద్దలు ఆచి తూచి మాట్లాడాలంటారు. లేకపోతే అభాసుపాలవుతారు. మోడీ ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసిన వెంటనే ఎపి సిఎం చంద్రబాబు స్వాగతించారు. పెద్దనోట్లను రద్దు చేయాలని తానెప్పుడో మోడీకి లేఖ రాసినట్లు ఆయన గొప్ప కబుర్లు చెప్పారు. నోట్లరద్దుతో చంద్రబాబు అనేక సార్లు మాటలు మార్చారు. ప్రజలు ఇక్కట్లు పడుతున్నారన్నారు. రెండు వేల రూపాయల నోట్లనూ రద్దు చేయాలన్నారు. నగదును సరిగా పంపిణీ చేయడం లేదంటూ బ్యాంకు ఉద్యోగులపై మండిపడ్డారు. కరెన్సీ కష్టాలపై ప్రతిరోజూ సమీక్షలు చేస్తూ సలహాలు ఇస్తున్నారు. చివరకు ఆయన ఏమి ఏమి మాట్లాడుతున్నారో తెలియడం లేదని అధికారులు అయోమ యంలో పడుతున్నారు. బ్యాంకర్లపై చంద్రబాబు చేసిన వ్యా ఖ్యలపై బ్యాంకు ఉద్యోగుల సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. కీలక పదవుల్లో ఉండేవారు ఆచితూచి మాట్లాడకుంటే అవస్థలు తప్పవు మరి.

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

లెజెండ్

ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్



ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్, ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ అందుకుని... న్యూజిలాండ్‌కు చెందిన ఒక రసాయనిజ్ఞుడు, ఇతనికి అణు భౌతిక శాస్త్ర పితామహుడు అనే బిరుదు గలదు. అణువులలో శక్తితో కూడిన కేంద్రకం వుంటుందని కనిపెట్టాడు, మరియు అణువు యొక్క రూథర్‌ఫోర్డ్ నమూనా (లేదాగ్రహ మండల నమూనా, ఇదే సిద్ధాంతం ఆ తరువాత బోర్ నమూనా లేదా కక్ష్యా నమూనాగా ఏర్పడడానికి దోహదపడింది) ను ప్రతిపాదించాడు.


రూథర్‌ఫోర్డ్ ఆల్ఫా -కణ పరిక్షేపణ ప్రయోగాన్ని బంగారు రేకుగుండా ఆల్ఫా -కణ పరిక్షేపణ ప్రయోగంచేసి కేంద్రకం యొక్క ఉనికిని కనిపెట్టాడు. ఇతడికి 1908లో రసాయనిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

బంగారు బాల్యం: న్యూజిలాండ్ లోని నెల్సన్‌లో 1871 ఆగస్టు 30న ఓ వ్యవసాయదారుడి 12 మంది సంతానంలో నాలుగోవాడిగా పుట్టిన రూథర్‌ఫర్డ్‌కి చిన్నతనంలోనే సైన్స్ పట్ల అభిరుచి ఏర్పడింది. పదేళ్లకే ఎలిమెంటరీ ఫిజిక్స్ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివేశాడు. న్యూజిలాండ్ విశ్వవిద్యా లయంలో స్కాలర్‌షిప్‌తో చేరిన అతడు బీఏ, ఎమ్ఏ, బీఎస్సీ డిగ్రీలు సాధించాడు.

పరిశోధనలు: ఇంగ్లండ్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో పోస్ట్‌గ్రాడ్యు యేషన్ చేస్తూనే అత్యంత వేగంగా ప్రయాణించే విద్యుద యస్కాంత తరంగాలను కనిపెట్టి ప్రపంచ రికార్డు సాధించాడు. ఇరవై ఏడేళ్ల వయసులోనే కెనడా లోని మెగిల్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరి పరిశోధనల్లో నిమ గ్నమయ్యాడు. అక్కడే యురేనియం, థోరియంలాంటి రేడి యోధార్మిక పదార్థాలు వెలువరించే ఆల్ఫా, బీటా వికిర ణాలను ఆవిష్కరించాడు. రేడియోధార్మిక విఘటనం నియమాలను ప్రతిపాదించాడు. ఒక రేడియో ధార్మిక పదార్థంలో ఉండే సగం పరమాణువులు విఘటనం చెందడానికి పట్టే 'అర్థ జీవిత కాలం'ను నిర్వచించాడు. ఈ సూత్రం ప్రకారం రేడియో డేటింగ్ పద్ధతి ద్వారా భూమి వయస్సును కూడా కనుగొనవచ్చని చెప్పాడు. అలాగే కృత్రిమ మూలకాల పరివర్తన ద్వారా నైట్రోజన్‌ను, ఆక్సిజన్‌గా మార్చవచ్చని తెలిపాడు. ఈ పరిశోధనలకు 1908లో నోబెల్ అందుకున్నాడు.

కేంద్రక ఆవిష్కరణ: కెనడా నుంచి ఇంగ్లండ్ తిరిగి వచ్చిన తర్వాత పలుచటి బంగారు రేకుపై ధనావేశమున్న ఆల్ఫా కిరణాలను ప్రస రింపజేసినప్పుడు 20000 కణాలలో ఒకటి వెనక్కి తిరిగి రావడాన్ని గమనించాడు. అందుకు కారణం పరమాణువులో ధనావేశమున్న కేంద్రకం ఉండుటవలన. ఈ కారణంగా కేంద్రకంలో ఉండే ప్రోటాన్లు వాటిని వికర్షించడమేనని కనుగొన్నాడు. సూర్యుడి చుట్టూ గ్రహాలు తిరుగుతున్నట్టే, పరమాణువుల్లోని కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉంటాయని ప్రతిపాదించాడు. ఇదే రూథర్‌ఫర్డ్ పరమాణు నమూనాగా పేరొందింది. దీనినే గ్రహమండల నమూనా అందురు. ఆ తర్వాత కేంద్రకంలో ప్రోటాన్లతో పాటు న్యూట్రాన్లు ఉంటాయని ఊహించాడు. ఆయన శిష్యుల్లో చాలా మంది నోబెల్ బహుమతులు సాధించడం విశేషం. అనేక అవార్డులు సాధించిన ఆయన గౌరవార్థం 104 అణుసంఖ్య ఉన్న మూలకానికి రూథర్‌ఫోర్డియం అని పేరు పెట్టారు.

ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్
ప్రసిద్ధి :అణుభౌతిక శాస్త్ర పితామహుడు జననం 30 ఆగష్టు 1871 బ్రైట్‌వాటర్, న్యూజీ లాండ్ మరణం అక్టోబరు 19, 1937 (వయసు 66) కేంబ్రిడ్జి, ఇంగ్లాండు, యునైటెడ్ కింగ్‌డం జాతీయత న్యూజీలాండర్ రంగములు- భౌతిక రసాయనిక శాస్త్రం విద్యాసంస్థలు -మాక్ గిల్ విశ్వవిద్యాల యంమాంచెస్టర్ విశ్వవిద్యా లయం ఆల్మ మాటర్ -సెంటర్‌బరీ విశ్వవిద్యాలయం
కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం
విద్యా సలహాదారులు- అలెగ్జాండర్ బిక్కెర్టన్
జే.జే. థాంసన్
రూథర్‌ఫోర్డ్ నమూనా
రూథర్‌ఫోర్డ్ ఔ-కణ పరిక్షేపణ
రూథర్‌ఫోర్డ్ బ్యాక్‌స్కాటరింగ్ స్పెక్ట్రోస్కోపీ
ప్రోటాన్ ఆవిష్కరణ, రూథర్‌ఫోర్డ్ యూనిట్' ఆర్టిఫీషియల్ డిజ్ఇంటిగ్రేషన్' పద ఆవిష్కర్త ముఖ్యమైన అవార్డులు
రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి (1908)



ఒకపక్క శరీరదార్ఢ్యం కలవారు తినతిండిలేక, చేయడానికి పనిలేక కుములుతూంటే, మనం కడుపునిండా తినడానికి, గుర్రుపెట్టి నిద్రపోవడానికి సిగ్గుపడాలి.-మహాత్మాగాంధీ

చెల్లని నోటు

అబద్దాలు బ్రద్దలవడం సహజం
హృదయాలూ బ్రద్దలవుతాయా!? విడ్డూరంగా లేదు?
అద్దానికి నాకూ మధ్య
ఒక అబద్ధం, ఎల్లప్పుడూ
తచ్చాడుతూనే ఉంటుంది?
ఎన్నో అద్దాల్ని చూచాను
ఎన్నో హృదాయాల్ని
స్పృశించాను
అద్దానికి మచ్చలు, పగుళ్ళు
నాయి గాని
హృదయానికి పగుళ్ళ దాఖలా
ఎక్కువ కనిపించలేదు!
అయినా
మాసిన గడ్డం తూగాడే నిషా
హృదయాన్ని పగల
గొట్టుతున్నట్లు
ఓ బలమైన ఆరోపణ
దొంగనోటులా
సభ్య సమాజంలో చెలామణి
అయిపోతూ ఉంది!
నిజానికి కన్నీళ్ళు గార్చిన
హృదయమైన, ఎప్పుడు
పగిలింది, గనుక?
సరే, అలానే కానిద్దామా
అందమైన అబద్ధం కలకాలం
దాచుకుంటూ!
ఒక్క క్షణం ఈ పగుళ్ళ అబద్దాన్ని
గట్టునెట్టి ఆత్మపరిశీలన
గావించుకుని
అసలు యధార్థాన్ని
మాట్లాడుకుందామా!?
అవునూ
హృదయ పగిలేంత స్పందన,
ఏముంటుంది, ఎదలో?
స్త్రీని ప్రత్యర్థిగా చపడం మినహా!

– మహమ్మద్ ఖాన్, బి.ఎ,
కవి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
విఘ్నేశ్వరా రైస్ మిల్ వీధి,
సనత్‌నగర్, విజయవాడ – 7
సెల్: 9440137475



రన్నింగ్ వాయిస్

పజిల్స్ పెంచాలి

ఈ వారం వింతలు విశేషాలు ఎంతగానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–హేమంత్, మౌలాలి

కలర్ పేజీలు

కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షికలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠకుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వహించండి. యూత్‌ను ఎంకరేజ్ చేసే శీర్షికలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది. అన్నీ కలర్ పేజీలలో ఉండేలా చూడండి.



వింతలు విశేషాలు

ఈ వారం వింతలు విశేషాలు ఎంతగానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

'కూని'రాగాలు

మనోభావాలు గాయపడకుండా మెలగాలి..!
జరాభారము మనసును చేరకుండాచూడాలి..!!

శిక్షకు సిద్ధపడితే అవమానాలు అలవాటవ్వాలి..!
కక్షకు ప్రేరేపిస్తే అనుమానాలు నిజమవ్వాలి..!!

చిక్కిందని ఆలోచిస్తే కాలం బరువెక్కుతుంది..!
దక్కలేదని ఆక్రోశిస్తే జీవితం వృథా అవుతుంది..!!

తొందరపాటు మాటను మనసును తా కుండాలి..!
వెసులుబాటు ఆశకు నిరాశకు అవకాశముండాలి..!!

కాదనుకుంటే కలకాలం నిలబడే ధైర్యముండాలి..!
మనదనుకుంటే మరణానంతరం నిలబడగలగాలి..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

కాలం కలిసొస్తే...

సోమనాథం: ఒక్కొక్కప్పుడు ఒకరికి జబ్బు చేస్తే మరొకరికి జబ్బు నయం అవుతుంది తెలుసా?
లింగం: ఎలాగ రా?
సోమనాథం: 4 రోజుల నుండి మా ఆవిడ గొంతెండిపోయింది. నా చెవిపోటు తగ్గిపోయింది.

హోంవర్క్...

'రోజురోజుకీ హోంవర్క్‌లో తప్పులు రాస్తున్నావు. మీ డాడీని పిలిపించి చెప్పమంటావా?' మందలించాడు మాష్టారు.
'రోజూ మా డాడీయే రాస్తున్నారు సార్!' అసలు సంగతి చెప్పాడు విద్యార్థి


కోపం...

'అయ్యో...ఏమైందమ్మా చేతికి?'
'కుంపటి మండుతుండగా చూసుకోకుండా పొరపాటున చెయ్యి పెట్టానండీ...!'
'మరి ఆ కాలికి దెబ్బేంటి?'
'కోపంతో ఆ కుంపటిని తన్నానండీ...!"


పొరపాటు...

డాక్టర్ విచారంగా మొహం పెట్టి మంచం మీద కట్లతో పడుకున్న
మనిషితో ...'పొరపాటున మీకు ఒకకాలికి బదులు మరోకాలు తీసేశాను. అయినా మీరు సంతోషించాల్సిందేమిటంటే ప్రస్తుతం ఉన్న మీ రెండో కాలు నిక్షేపంగా ఉంది. దాన్ని తీసేయనక్కర్లేదు. మందులతో నయం చేయవచ్చు.' అన్నాడు.

ఫన్ చ్ లైన్ నారు











ది డార్క్ నైట్

డార్క్ నైట్ సినిమా రిలీజైన మొదటిరోజు నుండే సృష్టించిన హంగామా అంతా ఇంతా కాదు. రిలీజవడానికి ముందు నుంచే ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూశారు. రిలీజవగానే రేటింగుల్లో అమాంతం మొదటి స్థానానికి ఎగబాకడంతో కలిగిన కుతూహలం కొద్దీ ఇక్కడ రిలీజైన మొదటివారంలోనే ఆ సినిమా చూసిన వారిలో ఎంతోమంది ఉంటారు. బ్యాట్‌మ్యాన్ గత చిత్రాలు చూడకపోయినా 2008లో రిలీజయిన ది డార్క్‌నైట్ మూవీ ఎంతో ఆసక్తిని కలిగించడమేగాక అంతకుముందు రిలీజయిన బ్యాట్‌మ్యాన్ చిత్రాలను కూడా చూసేలా చేయడమే దీని విశేషం.

ముందు బ్యాట్‌మ్యాన్ సినిమాలు చూసిన అనుభవం లేకపోయినా కూడా, ఈ సినిమా చూశాక తక్కినవి కూడా చూడాలనిపించడం ఖాయం. ఇంత కలకలం సృష్టించిన సినిమా విశేషాలు తెలుసుకోవడం ధర్మం. సినిమా తాలూకా హైప్, హీత్ లెడ్జర్ మరణం అతని నటనకి కితాబులు, రిలీజ్ సమయంలోనే హీరో క్రిస్టియన్ బేల్ అరెస్టవడం ఈ సంఘటనలన్నీ ఎవరినైనా సరే సగటు ప్రేక్షకుడిని సినిమా చూడ్డానికి ప్రేరేపిస్తాయి.

కథ పరంగా అన్ని సూపర్ హీరో సినిమాల్లాగానే ఇది కూడా మంచికీ, చెడుకీ పోరాటం. కథ ఓ బ్యాంకు దోపిడీతో మొదలౌతుంది. ముఠాలోని ఒక్క సభ్యుణ్ణీ తెలివిగా చంపించి, చివరి వాడిని తానే చంపి, సొత్తంతా తీసుకుపోవడానికి రంగంలోకి దిగినప్పుడు పరిచయమౌతాడు విలన్ జోకర్. తరువాత బ్యాట్‌మ్యాన్ రావడం, నగరంలో అన్యాయాలని అరికట్టడానికి పోలీసులు హార్వే డెంట్, జేమ్స్ గోర్డాన్ నడుం కట్టడం, జోకర్ ఆగడాలు బ్యాట్‌మ్యాన్ వీరత్వం, ఇలా అనేక సంఘటనల తరువాత, తన ప్రేయసి మరణం తాలూకా వేదనలో డెంట్ ఉన్మాదిగా మారి చివర్లో బ్యాట్‌మ్యాన్ చేతిలో హతమవడం, డెంట్ ఇమేజ్ నిలబెట్టడం కోసం అతని తప్పుల్ని తనపై వేసుకుని బ్యాట్‌మ్యాన్ వెళ్ళిపోవడంతో కథ ముగుస్తుంది. శతకోటి సూపర్ హీరో కథల్లో ఇదో కథ. హీరో వీరత్వం, కరుణ, జాలి, కోపం ఏది చూపిన హీరోయిక్ గా చూపిస్తాడు కథలో.

కథ కన్నా కథనమే హైలైట్:

సూపర్ హీరో కథల్లో కథని తీసే విధానమే హైలైట్. ఈ సినిమాకి కూడా అంతే. సాంకేతికంగా చాలా బాగా తీసారు సినిమాని. బ్యాట్‌మేన్ ఆంతరంగిక సమావేశాలు, అతను బైకులో (అదే,) ఊరు తిరిగే దృశ్యాలు, జోకర్‌తో అతని భేటీలు ఏది చూసుకున్నా బాగా తీసారు. ముఖ్యంగా జోకర్ పాత్ర ఉన్న ప్రతి ఫ్రేమూ చాలా బాగుంది. జోకర్ (హీత్ లెడ్జర్) పాత్ర అంటే లెడ్జరే చేయగలడు అన్నంత బాగా చేసాడు అతను. అతనికి మరణానంతర ఆస్కార్ కోసం కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని వార్తలొచ్చాయి. క్రూరత్వంలో కూడా నవ్వుతున్నట్లు కనిపించే ఆ మొహాన్ని అలా డిజైన్ చేసే

Directed by	Christopher Nolan
Produced by	Emma Thomas
	Charles Roven
	Christopher Nolan
Screenplay by	Jonathan Nolan
	Christopher Nolan
Story by	Christopher Nolan
	David S. Goyer
Distributed by	Warner Bros. Pictures
Release dates	July 14, 2008 (New York City)
July 18, 2008	(North America)
July 24, 2008	(United Kingdom)
Running time	152 minutes
Country United States... United Kingdom	
Language	English
Budget	$185 million[3]
Box office	$1.005 billion[3]












ఆలోచన ఎవరిదో కానీ, సినిమా చూసొచ్చాక ఆ పాత్రని ఈ క్షణం దాకా ఎన్ని సార్లు తలుచుకుంటామో లెక్కలేదు. ఆ పాత్ర ఒక్కో డైలాగూ మళ్ళీ మళ్ళీ వినదగ్గది చూడదగ్గది కూడా. హార్వే డెంట్‌ని అతను మంచి నుండి చెడుకి మార్చేసిన సీను కూడా చాలాబాగుంటుంది. దొంగల ముఠా దగ్గర తన వాటా డబ్బు తీసుకుని తగలేసే సీన్ లో డైలాగులు కూడా చాలా బాగుంటాయి. బ్యాట్‌మ్యాన్ గా బేల్ నటన బాగున్నా కూడా, సినిమాకి ప్రధాన పాత్ర హీరోనా? విలనా? అన్న సందేహం కలగక మానదు. సినిమా చూసొచ్చినవారెవరైనా జోకర్ గురించి ఎక్కువ ఆలోచిస్తారు బ్యాట్‌మ్యాన్ కన్నా.

దర్శకత్వ ప్రతిభ:

క్రిస్టఫర్ నోలాన్ దర్శకత్వ ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. ప్రెస్టీజ్, మెమెంటో తీసింది ఇతనే అని ఈ సినిమా చూసే సమయానికి చాలామందికి తెలియదు. తెలిసాక ఇతని తక్కిన సినిమాలు కూడా చూడాలన్న కుతూహలం కలుగుతుంది. డైలాగులు, స్క్రీన్ ప్లే చాలా బాగుంటాయి. మొత్తానికైతే, ఇది చూడదగ్గ సినిమా. మొదటి స్థానానికి తగినదో లేదో చెప్పలేముగానీ ఓ రెండు మూడు సార్లు చూసినా బోరు కొట్టకపోవడమే ఈ మూవీ విశిష్టత. నోలాన్ దర్శకత్వాన్నీ, స్క్రీన్‌ప్లే నీ మెచ్చుకోకుండా ఉండలము. జోకర్ లేనిదే ఈ సినిమా ఇంత ఆకర్షణీయంగా అయ్యేదే కాదు. జోకర్ ఈ సినిమాకి ఊపిరి. లాంగ్ లివ్ జోకర్! ఈ పాత్రతో లెడ్జర్ అమరుడైపోయాడు. లెడ్జర్ ఆస్కార్ వాదానికి తప్ప కుండా మద్దతు ఇవ్వొచ్చు.

ద డార్క్ నైట్ చిత్రాన్ని ప్రముఖ హాలివుడ్ దర్శకుడు క్రిస్టొఫర్ నొలన్ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం డి.సి. కామిక్స్ లోని బాట్ మాన్ ధారావాహికల ఆదారంగా రూపొందించబడింది. బాట్ మాన్ త్రయం(ట్రైయాలజి) లో ఇది రెండవ చిత్రం. మొదటి చిత్రం బాట్ మాన్ బిగిన్స్(2005) మూడవ చిత్రం ద డార్క్ నైట్ రైసెస్(2012). ఈ చిత్రానికి దర్శకత్వ, నిర్మాణ, సహ రచయితగా నోలన్ వ్యవహరించారు. ఈ చిత్రానికి ప్రేరణగా 1940 లో వచ్చిన (ఈ నవల ద్వారా జోకర్ పాత్ర మొదలైంది.) మరియు కామిక్ పుస్తకాలు. అయితే ద డార్క్ నైట్ అనే పేరుని మొదటగా బాట్ మాన్ సృష్టికర్త అయిన బిల్ ఫింగర్ తన నవల 1 (1940)లో ఉపయోగించారు.. నోలన్ ఈ చిత్రాన్ని తన ట్రేడ్మార్క్ ఐమాక్స్ కేమెరాతో చిత్రంలోని కొన్ని కీలక సన్నివేశా లను చిత్రీకరించాడు. ముఖ్యంగా చిత్ర ప్రారంభంలో జోకర్ డబ్బు దొంగిలించే సన్నివేశం. ఈ చిత్రం జూలై 2008న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. ఈ చిత్రాన్ని 2000 దశాబ్దపు అత్యుత్తమ చిత్రాలలో ఒకటిగా అబివర్ణించారు. విమర్శకుల ప్రశంసలతో పాటూ ఉత్తమ సమీక్షలు పొందింది. ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ డాలర్లకు పైగా సాధించింది. ఈ చిత్రం ఎక్కువ లాభాలనార్జిం చిన 19వ చిత్రంగా గుర్తింపు పొందింది. జోకర్ పాత్రను పోషించిన హీథ్ లెడ్జర్ ఆ సంవత్సరపు ఆస్కార్ అవార్డులలో ఉత్తమ సహాయ నటుడిగా అవార్డు పొందారు.



– జయసింహ చతుర్వేది
www.facebook.com/jaisimha.chaturvedi
jaisimhachaturvedi@gmail.com

ఈ ప్రపంచం ఒక సర్పంలాంటిది. దాన్ని తాకితే మెత్తగా, మృదువుగా వుంటుంది. అయితే అది మానవులను కాటు వేస్తుంది. -హజ్రత్ ఆలీ



ఆయన మాటలు పదునైన ఈటెలు. ఆయన కథలు సమసమాజ స్థాపనకు బాటలు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఆయన జీవితం ఎందరికో మార్గదర్శకం. ఆయనే ది గ్రేట్ త్రిపురనేని మహారథి. కలం బలంతో కదంతొక్కిన ఈ మాటల మరఫిరంగి ఎనిమిది పదుల వయసులోనూ రచనే తన శ్వాసగా బతికారు. ఒక్క సీతారామరాజు చనిపోతే లక్షలాది సీతారామరాజులు ఉద్భవిస్తారు...మా ముప్పై కోట్ల మంది భారతీయులు ఉమ్మి ఊస్తే ఆ ఉమ్మిలో పడి కొట్టుకుపో తారు మీ బ్రిటీష్‌వాళ్లు...ఇలాంటి దమ్మున్న డైలాగులు రాయాలంటే మహారథి తర్వాతే ఎవరైనా....



మాటలతోనే విజయానికి బాటలు వేసిన మహారథి

"ఒక్క సీతారామరాజు చనిపోతే లక్షలాది సీతారామరాజులు ఉద్భవిస్తారు. ఒక్కొక్కడూ ఒక్కొక్క విప్లవ వీరుడై విజృంభించి, బ్రిటీష్ సామ్రాజ్యపు పునాదులు పెళ్లగిస్తారు. సీతారామరాజు ఒక వ్యక్తికాదు, సమూహ శక్తి, సంగ్రామభేరి, స్వాతంత్ర్య నినాదం, స్వేచ్ఛా మారుతం". "ఈ మట్టిలో మట్టినై, నీటిలో నీటినై, నా ప్రజల ఊపిరిలో ఊపిరినై, మనసుల్లో భావాన్నై, హృదయాల జ్వాలనై, నా జాతి జనులు పాడుకునే సమరగీతాన్నై, సామ్రాజ్యవాద శక్తుల్ని గెలుస్తాను. స్వతంత్రభారత జయకేతనంగా నిలుస్తాను.



వందేమాతరం... వందేమాతరం... వందేమాతరం"
ఈ సంభాషణలు గుర్తున్నాయా?... అసలు మరచిపోతే కదా గుర్తు తెచ్చుకోవడానికి. తెలుగు ప్రేక్షకుని నరనరాల్లోనూ పాతుకుపోయి, ఆత్మలో లీనమైపోయిన డైలాగులవి. మననం చేసుకుంటేనే చాలు... రోమాలు నిక్కబొడవడం ఖాయం. 'అల్లూరి సీతారామరాజు'కు మాటలు రాసిన మహారథి ఆ చిత్రానికి వెన్నెముక అంటే ఏ మాత్రం అతిశయోక్తి కాదు.

మహారథి క్రమశిక్షణ కలిగిన వ్యక్తి. నాణ్యత కోసం తపించే మనిషి. మాట తప్పని, మడమ తిప్పని నైజం ఆయనది. ఆయన ఎప్పుడూ మాటల్నే నమ్ముకున్నారు డబ్బు మూటల్ని మాత్రం కాదు. అలాంటి మనిషే అయ్యుంటే 'అల్లూరి సీతారామరాజు' కోసం ఏడు



సినివ్ వాలం వదంలంకంని ఉండేవారే కాదు. రాశి కన్నా వాసికే ప్రాధాన్యం ఇచ్చేవారు కాబట్టే 40 ఏళ్ల పై చిలుకు కాలంలో 52 సినిమాలకు (డబ్బింగ్ సినిమాలు అదనంగా వంద వరకూ ఉంటాయి) మాత్రమే రచన చేయగలిగారు. ఆ 52 సినిమాల్లోనూ చాలా మటుకు ఘనవిజయాన్ని అందుకున్నవే. మహారథి పేరు చెప్పగానే బందిపోటు, కంచుకోట, అల్లూరి సీతారామరాజు, పాడిపంటలు, దేవుడు చేసిన మనుషులు... ఇత్యాది చిత్రాలు గుర్తొస్తాయి.

జీవితమంతా మలుపులే

మహారథి అనేది ఆయన కలం పేరు. ఆయన అసలు పేరు 'త్రిపురనేని బాలగంగాధరరావు'. 1930 ఏప్రిల్ 30న కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా పసుమర్రు గ్రామంలో భూస్వామి కుటుంబంలో పుట్టారు. చిన్నతనం నుంచే ఆయనకు నాటకాలన్నా, సాహిత్యమన్నా పంచప్రాణాలు. పన్నెండేళ్లకే రామాయణ, భారత, భాగవత, అష్టాదశ పురాణాలన్నీ ఔపోసన పట్టేశారు. ఆ వయసులోనే 'బాధర్' కలం పేరుతో చాలా పత్రికల్లో గేయాలు, పద్యాలు రాశారు. పదమూడేళ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయన జీవితంలోని మలుపులు సినిమా స్క్రిప్టుని తలపిస్తాయి. తండ్రి హఠాన్మరణంతో కాలేజీ చదువు మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. నిజామాబాద్ సమీపంలోని ధర్మారంలో ఐదేళ్లు వ్యవసాయం చేశారు. 1947లో హైదరాబాద్ వచ్చి వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో గుమస్తాగా చేరారు. తర్వాత దక్కన్ రేడియోలో తెలుగు అనౌన్సర్‌గా కొన్నాళ్లు ఉద్యోగం చేశారు. జీతం సరిపోక రాత్రుళ్లు 'మీజాన్' పత్రికలో సబ్ ఎడిటర్‌గా చేరారు.

మూడేళ్ల అజ్ఞాతవాసం:

తెలంగాణ భూపోరాటంతో ప్రత్యేక సంబంధాల కారణంగా మూడేళ్లు అజ్ఞాతవాసం గడిపాల్సివచ్చింది. అటుపై విజయవాడ సర్వోదయ ప్రెస్‌లో మేనేజర్‌గా చేరారు. అక్కడ నుంచీ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి మేనేజర్‌గా వెళ్లారు. త్రిపురనేని గోపీచంద్ దర్శకత్వంలో 'పాలేరు'కు ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేశారు. ఆ సినిమా మధ్యలోనే ఆగిపోవడంతో తిరిగి హైదరాబాద్ చేరి, మళ్లీ రేడియో ఉద్యోగంలో చేరారు. 1956లో ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా నీలం సంజీవరెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రేడియో వ్యాఖ్యానం చేసింది మహారథే. 1954లో వచ్చిన 'తెలుగుదేశం' పత్రికలో సబ్ ఎడిటర్‌గా కొన్నాళ్లు పనిచేశారు.

డబ్బింగ్ స్పెషలిస్ట్:

మహారథి డబ్బింగ్ రైటరే కాదు. డబ్బింగ్ ఆరిస్టు కూడా. శివాజీగణేశన్ రెండు సినిమాలకు తెలుగులో గాత్రదానం చేశారు. అలాగే చాలామంది నటులకు డబ్బింగ్ చెప్పారు. 'సమాజం'(1960)లో చిన్న పాత్రలో కనిపించిన ఓ బక్కపలుచటి కుర్రానిలోని ప్రతిభను గమనించి "ఎప్పటికైనా నువ్వు పరిశ్రమను ఏలుతావ్" అని వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఆ కుర్రాడే టాప్ కమెడియన్‌గా వెలిగిన రాజబాబు.




కలంతో శాసించిన రచయిత:

మహారథికి ఇష్టమైన కథానాయికలు సావిత్రి, సౌందర్య. సావిత్రి తన కష్టాలన్నీ మహారథి ఇంటికొచ్చి చెప్పుకునేవారు. రచయితగా మహారథి ఎంత హుందాగా, నిక్కచ్చిగా ఉండేవారో, అంతే పొగరుగా కూడా ఉండేవారు. స్క్రిప్టులో ఒక్క అక్షరం మార్చినా ఊరుకునేవారు కాదు. దర్శకుని చేతి పాళీలాగా రచయిత మారకూడదని, రచయిత కూడా దర్శకునితో సమానమైన హోదాలో ఉండాలని ఎప్పుడూ చెబుతుండేవారు. అందుకే ఆయన చివరి శ్వాస వరకు కలంతో శాసించిన రచయితగా ముద్ర వేసుకున్నారు.

రెండురోజుల్లో 'బందిపోటు' స్క్రిప్ట్:

దర్శకునిగా తన అదృష్టాన్ని పరీక్షించుకుందామని మద్రాసు వెళ్లారు. కేబీ తిలక్, కేఎస్ ప్రకాశరావు తదితరుల దగ్గర పనిచేసినా అవకాశాలు మాత్రం రాలేదు. ఈ లోగా అనుకోకుండా అనువాద రచయితగా అవకాశం వచ్చింది. 'శివగంగసీమై' అనే తమిళ చిత్రాన్ని 'యోధాన యోధులు' పేరుతో అనువదిస్తూ మహారథికి అవకాశం ఇచ్చారు. ఒక దశలో డబ్బింగ్ ఫీల్డులో శ్రీశ్రీ, అనిశెట్టితో పోటీపడ్డారు. 'సతీ అరుంధతి' అనే డైరెక్ట్ చిత్రానికి తొలిసారిగా మాటలు రాసే అవకాశం వచ్చింది. ఆ సినిమాకు పనిచేస్తున్నప్పుడే ఎన్టీఆర్ 'బందిపోటు' సినిమాకు పనిచేసే అవకాశమిచ్చారు నిర్మాత డూండీ. రెండేరెండు రోజుల్లో ఈ స్క్రిప్టు సిద్ధం చేయడం విశేషం. 'సతీ అరుంధతి' కన్నా ముందు 'బందిపోటు' విడుదలైంది. ఆ సినిమాతో మహారథి ప్రతిభ ఏమిటో సినీ ప్రపంచానికి అవగతమైంది.

హీరో మారువేషంలో విలన్‌ని ఆటపట్టించడం అనేది ఓ ఫార్ములా అయి కూర్చుంది. ఇదే ఫార్ములాతో ఇప్పటికీ చాలా సినిమాలు వచ్చాయి, వస్తూనే ఉన్నాయి. 'బందిపోటు' తర్వాత కంచుకోట, రణభేరి, పెత్తందార్లు, దేశోద్ధారకులు, పాడిపంటలు, అల్లూరి సీతారామరాజు, దేవుడు చేసిన మను షులు, సింహాసనం ఇత్యాది చిత్రాలకు రచన చేశారు. 'అల్లూరి సీతారామరాజు' కోసం అయితే ఆరు నెలలు పరిశోధన చేశారు. ఒంటిపూట భోజనం... చింతపల్లి అడవుల్లో చలిలో చన్నీటి స్నానం... అడవిలో చెట్టుకింద ధ్యానం చేస్తూ స్క్రిప్టు రాశారాయన. కృష్ణతో ఆయన అనుబంధం ప్రత్యేకమైనది. ఆయనతో కలిసి ఎక్కువ సినిమాలకు పనిచేశారు.









తెలుసుకోండి'లా'

అసైన్డ్ స్థలాన్ని ఏమి చేయలేరా



నేను ఓ అపార్టుమెంటులోని ఒక పెంట్‌హౌజ్ తీసుకొన్నాను. మా అపార్టుమెంట్‌కు ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ (పాలకమండలి) కలదు. ఆ కమిటీలో ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ప్రవర్తిస్తూ... మాకు నీటి వసతి సక్రమంగా ఇవ్వకపోవడం, మెట్లు పూర్తిగా శుభ్రంగా చేయకపోవడంతో నేను 4 నెలల నుండి ప్రతినెల మెయింటెనెన్స్ ఇవ్వలేదు. దీంతో నాకు విద్యుత్, నీటి వసతి తొలగించారు. అంతటితో ఆగకుండా సంబంధిత అధికారులకు నాకు నీటి వసతి, విద్యుత్ సరఫరా తొలగించాల్సిందిగా... కమిటీ లెటర్‌హెడ్‌పై ఫిర్యాదు చేసినారు. ఈ విషయంలో నేను పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు ఎలాంటి చర్యా తీసుకోలేదు. అదేమని అడిగితే... ఇది సివిల్ కేసు, మేం జోక్యం చేసుకోమని అన్నారు. ఇదే అపార్ట్‌మెంట్‌లో ఒక డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ ఓనర్ ఇంట్లోనే కొవ్వొత్తులు, ఫినాయిల్ తయారు చేస్తున్నాడు. దీనికి న్యాయబద్ధమైన పరిష్కారం తెలియజే యండి. అలాగే ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ విధివిధానాలు, అధికారాలను క్లుప్తంగా వివరించండి.

– రాఘవేంద్ర, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ అపార్ట్‌మెంట్స్ చట్టం 1997లో అమలులోనికి వచ్చింది. ఇందులోని మూడవ సెక్షన్ ఉమ్మడి నిర్వహణ ఖర్చు (కామన్ ఎక్స్‌పెన్సెస్) గురించి పలు అంశాల్ని స్పష్టంగా చెబుతుంది. అపార్టుమెంట్‌లో నివసించేవారు మంచి నీరు, విద్యుత్తు, భద్రత, లిఫ్టు, కామన్ ఏరియాల్లో పరిశుభ్రత ఇలా వివిధ అవసరాలని మిత్తం నిర్వహణ రుసుము చెల్లించవలసి ఉంటుంది. అపార్టుమెంట్ నిర్వహణ, మరమ్మతులు, లిఫ్టు జనరేటర్ వంటివి పాడైతే కొత్త వాటిని బిగింపచేయడం తదితర నిర్వహణ ఖర్చులతో భాగమేనని గుర్తుంచుకోండి. అపార్టుమెంటులో నివసించే వారి కోసం చేసే ప్రతి పైసా అందులో నివసించేవారు భరించాల్సిందే. ఇదే విషయాన్ని అసోసియేషన్ సంఘాలు తమని యమనిబంధనల్లో పేర్కొంటాయి. ప్రతి అపార్టుమెంట్ కమిటి తప్పనిసరి ఒక 'బై లా' (నియమ నింబంధనల ప్రకారం) రిజిష్టర్‌ను జిల్లా రిజిష్ట్రార్ అఫీసులోని రిజిష్ట్రేషన్ చేయిస్తారు. దానికి గాను ప్రతినెల అపార్టుమెంట్‌కు కావలసిన ఖర్చుల అంచనా ప్రకారం ప్రతి ఒక్కొక్కరు ప్రతి నెలకు ఒక జనరల్ బాడీ మీటింగ్ దాని ప్రకారం కొంత డబ్బు వసూలు చేసి దానిని ఖర్చు పెట్టగల అధికారం కమిటీకి ఉంటుంది. కావున నియమ నిబంధనలు అతిక్రమించకుండా మీరు ప్రతినెలా మెయింటెనెన్స్ చెల్లించి... మీకేమైనా ఇబ్బందులు ఉంటే కమిటీ మీటింగ్‌లో చర్చించుకోవాలి. అంతే కానీ, సమస్యలు ఉన్నాయని మెయింటెనెన్స్ కట్టకపోవడం న్యాయసమ్మతం కాదు. అలాగే... మీకు కమిటీ సభ్యులు ఎటువంటి అవస రాలు తీర్చక పోయినా... కమి టీతో చర్చించి అవసరం అను కుంటే కమిటీని మార్చే అధికారం కలదు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎలక్షన్ పెట్టి ప్రెసిడెంట్‌ను ఎన్ను కునే అధికా రం కలదు. అంతే కాకుండా ఎవరైనా సభ్యులు వ్యతిరే కించి నచో... వాళ్ళు కమిటీ అనుమతి లేకుండా ఫ్లాట్ అమ్మడం, కొనడం జరుగనేరవు. కావున కమిటీతో చర్చించి మీ సమస్య పరిష్కారం చేసుకో గలరు. సెక్షన్, 12, 20 చాప్టర్ 3వ భాగం ప్రకారం కామన్ నిష్పత్తి స్థలాన్ని బట్టి పార్కింగ్ గానీ ఇతర నివాస అపార్టుమెంటులకు గానీ వసతులతో పాటుమెయిం టెనెన్స్ వేసే అధికారం కూడా కమిటీకి కలదు.

★★★

నేను... ఒక వ్యక్తి హైదరాబాద్‌లోని ఐదు ఎకరాల స్థలం కొని ప్లాట్లు చేసి అమ్ముతుండగా అందులో ఓ 400 గజాల స్థలం కొని ఇంటి నిర్మాణం కోసం దానిని చుట్టూ ప్రహరీ కట్టించుకొన్నాను. దీని కోసం కరెంటు బిల్లు, వాటర్ బిల్లులు క్రమం తప్పకుండా చెల్లిస్తు న్నాను. ఈ భూమిని రిజిస్ట్రేషన్ కూడా చేయిం చుకున్నాను. ఇప్పుడు స్థానిక రెవెన్యూ అధి కారి... ఈ ఐదెకరాల భూమి ఆర్‌వోఆర్ ప్రొసీ డింగ్స్, పాస్ పుస్తకం, టైటిల్ డీడ్‌ను ఎందుకు రద్దు చేయకూడదో పదిరోజులలో వివరణ ఇవ్వాలనీ, లేని పక్షంలో భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటా మని నోటీస్ జారీ చేశారు. ఈ విషయం గురించి నేను హైదరా బాద్ లోని రెవెన్యూ అధికారులను కలువగా అది అసైన్డ్ భూమి అని తెలిసినది. ఇప్పుడు నాకు ఏం చేయాలో తెలియడం లేదు. అసలు అసైన్డ్ భూమి అంటే ఏమిటి? దానిని ఎలా గుర్తించాలి. లావణి పట్టీ అంటే ఏమిటి? పూర్తి వివరాలు తెలియజేయగలరు.

– వినోద్, వరంగల్

మీరు కొన్న భూమి అసైన్డ్ స్థలం అయినప్పుడు మీరు ఏమీ చేయలేరు. కావున వెంటనే ఎవరి వద్ద మీరు ఈ స్థలం కొన్నారో పూర్తి వివరాలతో మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తూ దానితో పాటు జిల్లా కలెక్టర్, మండల రెవెన్యూ అధికారి గారికి విడివిడిగా దరఖాస్తు చేసుకొని జరిగిన విషయాలు వ్రాత పూర్వకంగా తెలియ జేసి... పత్రం ముట్టి నట్లు రశీదు తీసుకోగలరు. తరువాత రెవెన్యూ అధికారులు విచారణ చేసి దానికి ప్రతిఫలంగా వేరొక చోట స్థలం గానీ, లేదా అదే స్థలానికి పట్టా 'డి' సర్టిఫికెట్ గానీ ఇస్తారు. ఏదేమైనా ఈ విషయంలో సర్వ హక్కులూ రెవెన్యూ అధికారులకే చెందుతాయి. మీరు మంచి న్యాయవాదిని సంప్రదించి కేసు వేసినచో మీకు న్యాయం జరుగుతుంది. మీకు నష్టపరిహారం కావాలనుకు న్నచో మీకు స్థలం విక్రయించిన వ్యక్తిపై సివిల్, క్రిమినల్ కేసులు వేయండి. ఇక మీరు అసైన్డ్ భూమి గురించి తెలు పమని అడిగారు. అసైన్డ్ భూమి అనగా ప్రభుత్వానికి చెం దిన భూమని అర్థం. దీనిని ప్రభుత్వం వారు భూమి లేని నిరుపేదలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, రాజకీయ బాధితులకు, ఎక్స్ సర్వీస్‌మన్‌లకు ఇస్తారు. ఇలాంటి స్థలా న్ని మీరు ఈ భూములను ఎలా గుర్తించాలం టే... సేత్వార్ అనగా అసలైన సర్వే రికార్డులో చూడటం వలన మనం కొనే భూమికి సంబంధించిన సర్వే నెంబర్ గ్రామం పేరు తదితర వివరాలను ప్రతి మండల ఆఫీసు లోని చూడటానికి వీలుంటుంది.

> మీకు నష్టపరిహారం కావాలనుకున్నచో మీకు స్థలం విక్రయించిన వ్యక్తిపై సివిల్, క్రిమినల్ కేసులు వేయండి. ఇక మీరు అసైన్డ్ భూమి గురించి తెలుప మని అడిగారు. అసైన్డ్ భూమి అనగా ప్రభుత్వానికి చెందిన భూమని అర్థం. దీనిని ప్రభుత్వం వారు భూ మి లేని నిరుపేదలకు, స్వాతంత్ర్య సమరయోధు లకు, రాజకీయ బాధితులకు, ఎక్స్ సర్వీస్‌మన్‌లకు ఇస్తారు. ఇలాంటి స్థలాన్ని మీరు ఈ భూములను ఎలా గుర్తించాలంటే...

ప్రయాణ సమయంలో చూడాల్సిన శుభశకునాలు

చంద్ర కటక రాశులు

పడమర దిశకు మేషం, సింహం, ధనస్సులు, ఉత్తరానికి వృషభం, కన్యా, మరకాలు, తూర్పునకు మిథునం, తులా, కుంభం, దక్షిణానికి కర్కాటకం, వృశ్చికం, మీనం చంద్ర కంటక రాశులు. ఆయా రాశుల్లో ఆయా దిక్కులకు ప్రయాణం చేయకూడదు.

సమ్ముఖ చంద్రుడు

సమ్ముఖ చంద్రుడు అనగా ప్రయాణించే దిశలో చంద్రుడు ఉండటం. ప్రయాణానికి సమ్ముఖ చంద్రుడిని చూడటం చాలా ముఖ్యం. సమ్ముఖ చంద్రుని వల్ల దోష పరిహారం జరిగి శుభం జరుగుతుంది.

మేషం, సింహం, ధనుస్సులో చంద్రుడు ఉంటే తూర్పున ఉన్నట్లు, వృషభం, కన్య, మకరాల్లో చంద్రుడు ఉంటే దక్షిణాన ఉన్నట్లు, మిథునం, తుల, కుంభాల్లో చంద్రుడు ఉంటే, పడమర ఉన్నట్లు, కర్కాటకం, వృశ్చికం, మీనాల్లో చంద్రుడు ఉంటే ఉత్తరాన ఉన్నట్లు భావించాలి. ప్రయాణించే దిశలో చంద్రుడు ఉంటే అర్ధలాభం, మహాసౌఖ్యం కలుగుతాయి. ప్రయాణానికి శుభమూహుర్తం చూసుకోవడం కుదరకపోతే ఈ సమ్ముఖ చంద్రుని చూడటం మంచిది.

లలాట యోగం

ప్రయాణ లగ్నంలో రవి ఉన్నప్పుడు తూర్పునకు, ప్రయాణ ముహూర్తానికి 11, 12 స్థానాల్లో శుక్రుడు ఉంటే ఆగ్నేయానికి, 10వ స్థానంలో కుజుడు ఉంటే దక్షిణానికి, రాహువు 8,9 స్థానాల్లో ఉంటే నైరుతికి, శని 7వ స్థానంలో ఉన్నప్పుడు పడమర దిక్కుకు, చంద్రుడు 5,6 స్థానాల్లో ఉంటే వాయవ్యానికి, బుధుడు 4వ స్థానంలో ఉంటే ఉత్తరానికి, గురుడు 2వ ఇంట్లో ఉంటే ఈశాన్యానికి లలాట యోగం కలుగుతుంది.

ఈ యోగంలో ప్రయాణిస్తే ప్రయాణకర్తకు శుభం కలుగుతుంది.

ప్రయాణ నిషేధ నక్షత్ర ఘడియలు

ఈకింది నక్షత్రాల్లో ప్రయాణించినట్లయితే, ఆయా నక్షత్రాలకు తెలిపిన చెడు ఘడియలను విడిచి ప్రయాణించాల్సి ఉంటుంది.

జ్యేష్టా నక్షత్రంలో మొదటి 7 ఘడియలు, ఆర్థ్రకు మొదటి 3, భరణికి మొదటి పది, పూర్వ ఫల్గుణి (పుబ్బ), పూర్వాషాడ, పూర్వాభాద్రల్లో మొదటి 16, చిత్తలో మొదటి 15, కృత్తికలో మొదటి 19, మఘకు మొదటి 22, స్వాతిలో మొదటి 12, ఆశ్లేషలో 19, విశాఖలో మొదటి 27 ఘడియలు విడిచి ప్రయాణం చేయాలి. ఆయా దోషా ఘడియల్లో ప్రయాణం చేసినట్లయితే, భయాన్ని, కష్టాన్ని కలిగిస్తుంది.

ప్రయాణ నిషేధ తిథి ఘడియలు (పక్షచ్ఛిద్రాలు)

చవితిలో మొదటి 8 ఘడియలు, చతుర్థశిలో 25 ఘడియలు, నవమిలో 14 ఘడియలు, షష్టిలో 6 ఘడియలు, అష్టమిలో 14 ఘడియలు, ద్వాదశిలో 10 ఘడియలు, అశుభ ఘడియలు. ఇవి కాక మిగిలినవి మంచివి. శుక్ల పాడ్యమి, అమావాస్య అన్ని శుభకార్యాల్లో పూర్తిగా విడిచిపెట్టాలి.

కర్మణి ఫలం

సూర్యుడు ఉన్న నక్షత్రం నుంచి చంద్రుడు ఉన్న నక్షత్రం వరకు లెక్కించి నప్పుడు సూర్యుడు ఉన్న నక్షత్రం నుంచి నాల్గవ నక్షత్రంలో చంద్రుడు ఉంటే ఘతదం అని, 11వ నక్షత్రంలో ఉంటే భంగదం అని, 18వ నక్షత్రంలో ఉంటే మృత్యుప్రదమని, 24 నక్షత్రంలో ఉంటే హనిదమని అంటారు. వీటికి కర్మణి నక్షత్రాలు అంటారు. ఈ నక్షత్రాల్లో ప్రయాణ, వివాహాది శుభకర్మలు నిషిద్ధం.

సర్వ దిగ్గమన నిర్ణయం

కాలామృతం ప్రకారం సూర్యోదయ కాలంలో ఉత్తరానికి, మధ్యాహ్న కాలంలో తూర్పుకు, సాయం కాలంలో పశ్చిమానికి, అర్థరాత్రిలో దక్షిణానికి ప్రయాణిస్తే ఇష్ట సిద్ధి కలుగుతుంది. గోధూళి, అభిజిత్, సూర్యోదయానికి ముందు, ఉషః కాలంలోను ఏ దిక్కుకు వెళ్లినా ధన లాభం కలుగుతుంది.

శన్యుషః కాలంలో అనగా శుక్రవారం రాత్రి చరమయామం. ఈ కాలంలో శుక్ర, బుధ, చంద్రహారా క్రాంతమై ఉంటుంది. కనుక ఏ విధమైన విచారణ చేయకుండా ప్రయాణించవచ్చు. ప్రయాణకర్తకు సర్వభీష్టాలు కలుగుతాయి.

నిర్గమన లక్షణం

బలమైన ముహూర్తంలో ప్రయాణం చేయడం కుదరకపోతే, పితృదేవతలు, గ్రహాలు, దేవతలు, ప్రయాణం చేసే దిగధిపతిని పూజించి, వస్త్రాదులను మిత్ర గృహంలో ఉంచి, ప్రయాణించే సమయంలో వాటిని తీసుకుని ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈ నిర్గమనం పెట్టిన మూడు రోజుల్లో ప్రయాణం చేయాలి. ఇది రాజు ప్రయాణ నిర్ణయం. బ్రాహ్మణులు, వైశ్యులు, శూద్రులు, ధనం, బియ్యం తదితరాలు నిర్గమనం ఉంచినప్పుడు ఐదు రోజుల వరకు అది ఉపయోగిస్తుంది.

యాత్రానివృత్తి తరువాత గృహ ప్రవేశం

యాత్ర చేసిన ధృవ నక్షత్రాల్లో (ఉత్తర, ఉత్తరాషాడ, ఉత్తరాభాద్ర, రోహిణి), మృదు నక్షత్రాల్లో (మృగశిర, చిత్త, అనూరాధ, రేవతి), స్వగృహంలో ప్రవేశించాలి. క్షిప్ర నక్షత్రాల్లో (అశ్విని, పుష్యమి, హస్త, అభిజిత్), చర నక్షత్రాల్లో (పునర్వసు, స్వాతి, శ్రవణం, ధనిష్ట, శతభిషం) ప్రవేశిస్తే మరల ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈ ప్రవేశం విశాఖ నక్షత్రంలో అయితే స్త్రీ నాశం, కృత్తికలో అయితే గృహనాశనం కలుగుతుంది. దారుణ నక్షత్రాల్లో అయితే (అర్ధ, ఆశ్లేష, జ్యేష్ట, మూల) పుత్రనాశం, ఉగ్ర నక్షత్రాల్లో (పుబ్బ, పూర్వాషాడ, పూర్వాభాద్ర, భరణి, మఘ) ఆత్మవినాశం కలుగుతాయి.

సుసర్ల. బాబురావు
ఎం.ఎ (ఆస్ట్రోలజీ)

ఈ లోకం ఒక నీటిబుడగ లాంటిది. దీన్ని ఒక ఎండమావిలాగా చూడు. ఈ ప్రపంచాన్ని అలా చేసేవాణ్ని మృత్యుదేవత ఏమీ చెయ్యలేదు.-ధర్మపదం

బుల్లి తెర పై అప్పటి అందాలు



ఇద్దరూ హీరోయిన్లే...ఇద్దరికీ సినిమాల్లేవు... సెకండ్ ఇన్నింగ్స్ కోసం ఎదురు చూస్తున్న వారే! ఇద్దరికీ పెళ్ళి అయి పిల్లలున్నారు. కాకపోతే రంభ విడాకులు పొందాలని చూస్తోంది. స్నేహకు అలాంటి ఆలోచన లేదు. ఈ ఒక్కటి తప్ప ఇద్దరూ సేమ్ టూ సేమ్. రంభ మాత్రం వెండితెర కన్నా బుల్లి తెరే బెటర్ అనుకుంది. ఓ ఛానల్‌లో డ్యాన్స్ కాంపిటీషన్‌కు జడ్జిగా వ్యవహరించేందుకు రెడీ అయిపోయింది. ఈ షోకు మరింత ఆకర్షణ తెచ్చేందుకు నిర్వాహకులు స్నేహను కూడా రంగంలోకి దింపారు. అంటే రంభతో పాటు స్నేహ కూడా జడ్జిగా వ్యవహరిస్తుందన్నమాట! కాకపోతే ఇక్కడ చిన్న చిక్కు ఉంది అంటున్నారు సినీ జనాలు. రంభ అయితే మంచి డ్యాన్సర్ కాబట్టి జడ్జిగా నూటికి నూరుపాళ్ళూ న్యాయం చేయగలదు. స్నేహకు డ్యాన్స్ తెలిసినా అంత పాపులర్ కాదు. అలాంటి స్నేహ డ్యాన్సులు చూసి ఎలా జడ్జిమెంటు ఇవ్వగలుగుతుంది? అన్నదే కొందరి అనుమానం.



ఒకప్పటి హీరోయిన్ రంభ అంటే తెలుగు ఫిలిం ఇండస్ట్రీలోనే కాదు తమిళ్ హిందీ, మలయాళం భాషలో కూడా ఆమెకు చాలా పేరు ఉంది .తన గ్లామర్‌తో పాటు నటనతో కూడా కుర్రకారుకు మతులు పోగొట్టే అందం ఆమెది. ఆరోజుల్లోనే రంభ తన డాన్స్‌తో బాలకృష్ణ చిరంజీవి లాంటి అగ్రహీరోలతో నటించడమేగాక... మంచి డాన్సర్స్‌కి కూడా గట్టి పోటీని ఇచ్చేది . 90ల్లో టాలీవుడ్‌లో అగ్ర హీరోయిన్‌గా వెలిగొందిన హీరోయిన్స్‌లో రంభ ఒకరు. అగ్ర హీరోలందరితో నటించిన అనుభవం ఆమెది. అందానికి తగ్గ అభినయంతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనేక సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. చిరుతో సమానంగా స్టెప్పులేసి అలరించింది. అందుకే టాలీవుడ్‌లో రంభ స్టార్ హీరోయిన్‌గా వెలిగింది. దశాబ్ధ కాలం పాటు లీడింగ్ లేడీగా దూసుకుపోయింది.

బహుభాషా నటి:

తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మళయాల,భోజ్ పురి భాషల్లో నటించింది. రీసెంట్ పాస్ట్ లో తారక్, బన్నీ చిత్రాల్లో ఐటెమ్ సాంగ్స్ చేసి మెరుపులు మెరిపించింది. పెళ్లి తర్వాత పూర్తిగా నటనకు దూరమైంది. చాలా కాలం తర్వాత రంభ టాలీవుడ్‌కి తిరిగొస్తోంది. అయితే అది వెండితెరపైకి కాదు.. బుల్లితెర మీద. ఓ ప్రైవేట్ చానల్‌లో ప్రసారం కానున్న డ్యాన్స్ షోకి ఆమె గెస్ట్‌గా వ్యవహరించనుందట. రంభ రీఎంట్రీ ఇప్పుడు టాలీవుడ్‌లో ఆమె ఫ్యాన్స్‌కు నిద్ర కరువు చేస్తోంది. స్మాల్ స్క్రీన్ పై ఆమెను చూడటానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఇప్పుడు సినిమాలు తీయడం ఆపేసిన రంభ చివరిగా తెలుగులో నటించిన సినిమాలు మాత్రం రెండు అందులో ఒకటి యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన యమదొంగ కాగా మరొకటి స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ నటించిన దేశముదురు మూవీ ఈ రెండు మూవీస్ బాక్స్ ఆఫీస్ వద్ద కలెక్షన్స్ వర్షాన్ని కురిపించాయి అప్పట్లో... ఈ రెండు మూవీస్‌లో స్పెషల్ సాంగ్స్‌లో కూడా రంభనే నటించారు . యంగ్ టైగర్ ఎన్టీఆర్ యమదొంగ మూవీ లో నాచోరే నాచోరే సాంగ్ కి డాన్స్ చేసి సూపర్ అనిపించుకున్న రంభ అల్లు అర్జున్ దేశముదురు మూవీ లో అట్లాంటోడే ఇట్లాంటోడే సాంగ్‌కి డాన్స్ చేసి వావ్ అనిపించింది. ఆమధ్యన డైరెక్టర్ రాఘవేంద్రరావు షో... సౌందర్య లహరి ప్రోగ్రాంకి రంభ గెస్ట్ గా వచ్చింది .అందులో సుమ అడిగిన ప్రశ్నకి రంభ దిమ్మ తిరిగే సమాధానం ఇచ్చింది. సుమ టాలీవుడ్‌లో ఉన్న బెస్ట్ డాన్సర్స్ ఎన్టీఆర్ అల్లు అర్జున్‌లతో మీరు డాన్స్ చేశారు కదా ? ఈ ఇద్దరిలో ఎవ్వరు బెస్ట్ డాన్సర్ అని అడిగిన ప్రశ్నకి రంభ తక్కువ ఆలోచించకుండా ఎన్టీఆర్ అని చెప్పేసి షాక్ ఇచ్చింది. ఎన్టీఆర్ ఏ ఎందుకు అని అడిగిన సుమకు రంభ ఎన్టీఆర్ స్టెప్ అలా చూసి ఇలా వేస్తాడు ఎంత కష్టమయిన స్టెప్ అయినా టైం తీసుకోడు . తనకి ఆ సాంగ్ టైం లో కాలు నొప్పి వచ్చినా కూడా అలానే డాన్స్ వేశాడు .మైకల్ జాక్సన్ గొప్పా లేక ఎన్టీఆర్ గొప్పా అని నన్ను అడిగితే ఎన్టీఆర్ అనే సమాధానం చెప్తా అని చెప్పేసింది. కథానాయికగా అలరించిన రంభ ప్రస్తుతం బుల్లితెరపై సందడి చేయనుంది. నటనతోపాటు డాన్స్‌లోనూ కొత్త ఒరవడి సృష్టించిన ఈమె ఇప్పుడు తమ ప్రతిభను కనబర్చేందుకు వస్తోన్న యువ డాన్సర్లకు న్యాయనిర్ణేతగా వ్యవహరించనున్నారు. జీ తెలుగులో అన్ని వయసులవారికి వేదిక కాబోతున్న 'ఎబిసిడి' ప్రోగ్రామ్‌కు ఆమె జడ్జిగా వ్యవహరిస్తుందని జీ తెలుగు ప్రతినిధి ప్రకటనలో పేర్కొన్నారు.

సెకండ్ ఇన్నింగ్స్:

అగ్రహీరోల సరసన నటించి మెప్పించిన ఓ వెలుగువెలిగిన నటి రంభ. వివాహం తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించ లేదు. అయితే కారణమేదైనా కావొచ్చు.... మరో సారి యాక్టింగ్ చేసేందుకు రెడీ అవుతోంది. అయితే ఈ సారి బిగ్ స్క్రీన్‌పై కాకుండా.. బుల్లితెరపై కనిపించేందుకు సిద్ధమవుతోంది. మొన్నటిదాకా వెండితెరపై సందడి చేసిన రంభ.. తాజాగా జీ తెలుగు ఛానల్‌లో ప్రసారమవుతున్న ఏబీసీడీ (ఎనీబడీ కెన్ డ్యాన్స్) ప్రోగ్రామ్‌లో న్యాయనిర్ణేతగా వ్యవహరించబోతోంది. హీరోయిన్‌గా ఉన్న రోజుల్లో రంభ డ్యాన్సులతో కుర్రకారును ఆకట్టుకుంది. అందుకే ఆమె డ్యాన్స్ ప్రోగ్రామ్‌కు జడ్జిగా వ్యవహరించనుంది. డ్యాన్స్‌లో రంభ స్టైల్ చాలా బాగుంటుందని అందుకే ఆమెను జడ్జిగా ప్రకటించినట్లు నిర్వాహకులు అంటున్నారు. రాబోయేరోజుల్లో వెండితెరపై రంభ రీఎంట్రీ ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదంటున్నారు సినీ విశ్లేషకులు.

తెలుగు తెర ముత్యాలముగ్గు స్నేహ:

స్నేహ మళ్లీ వరుసగా తెరపై కనిపించబోతున్నారు. ఇంతకు ముందు పక్కింటి అమ్మాయిగా మనందర్నీ అలరించిన స్నేహ ఆ తరువాత భక్తిరస పాత్రల్లోనూ అద్భుత నటనతో రక్తికట్టించారు.అలాంటి మంచి నటి మూడేళ్ల క్రితం నటుడు ప్రసన్నను ప్రేమించి పెళ్లి చేసుకుని నటనకు దూరం అయ్యారు. ఇది ఆమె అభిమానులకు నిరాశ కలిగించిన అంశమే అవుతుంది. అలాంటి వారికి స్నేహ మళ్లీ చిన్న గ్యాప్ తరువాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారన్నది తాజా వార్త. గత ఏడాది పండంటి బిడ్డకు జన్మనిచ్చిన స్నేహ మళ్లీ రీఎంట్రీ అవుతున్నారు. ఇప్పటికే మలయాళంలో అక్కడి సూపర్‌స్టార్ మమ్ముట్టికి జంటగా గ్రేట్‌ఫాదర్ అనే చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా తమిళంలో నటించడానికి పచ్చజెండా ఊపారన్నది తాజా సమాచారం.

అయితే ఇందులో స్నేహ కథానాయకిగా నటించడం లేదట. లేడీ సూపర్‌స్టార్ నయనతార నాయకిగా నటించనున్న ఈ చిత్రంలో స్నేహ ఒక ముఖ్యపాత్రను పోషించనున్నారట. వివరాల్లోకెళితే తనీఒరువన్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించిన దర్శకుడు మోహన్‌రాజా తాజాగా శివకార్తికేయన్ హీరోగా చిత్రం తెరకెక్కించడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రాన్ని ప్రస్తుతం రెమో చిత్రాన్ని నిర్మిస్తున్న 24 ఏఎం.స్టూడియోస్ అధినేత ఎండీ.రాజా నిర్మించనున్నారు. ఇందులో శివకార్తికేయన్, నయనతార జంటగా నటించనున్నారు. ఈ చిత్రంలో నటి స్నేహ ఒక కీలక పాత్రను పోషించనున్నారట. దీని గురించి నిర్మాత తెలుపుతూ ఇందులో స్నేహ అక్కగానో, చెల్లెలిగానో నటించడం లేదన్నారు. చాలా ముఖ్యమైన పాత్రను చేస్తున్నారని, చిత్రం అంతా ఉండే ఈ పాత్ర ఆమె కెరీర్‌లో లైఫ్‌టైమ్ పాత్రగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఇందులో మలయాళ నటుడు ఫాహద్ ఫాజిల్, సతీష్, ఆర్‌జే.బాలాజి ముఖ్యపాత్రలను పోషించనున్నారట.

> లేడీ సూపర్‌స్టార్ నయనతార నాయకిగా నటించనున్న ఈ చిత్రంలో స్నేహ ఒక ముఖ్యపాత్రను పోషించనున్నారట. వివరాల్లోకెళితే తనీఒరువన్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించిన దర్శకుడు మోహన్‌రాజా తాజాగా శివకార్తికేయన్ హీరోగా చిత్రం తెరకెక్కించడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రాన్ని ప్రస్తుతం రెమో చిత్రాన్ని నిర్మిస్తున్న 24 ఏఎం.స్టూడియోస్ అధినేత ఎండీ.రాజా నిర్మించనున్నారు. ఇందులో శివకార్తికేయన్, నయనతార జంటగా నటించనున్నారు. ఈ చిత్రంలో నటి స్నేహ ఒక కీలక పాత్రను పోషించనున్నారట.

మినీ సార్వత్రిక సంగ్రామంలో గెలుపెవరిది?

ఉత్తర ప్రదేశ్, పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు గంట మోగింది. ఎన్నికల నోటిఫి కేషన్ వెలువడడంతో హడావుడి మొదలైంది. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు 2017లో జరుగుతున్న ఈ ఎన్నికలు కీలకమైనవి. ప్రధాని నరేంద్ర మోడీ నోట్ల రద్దు నిర్ణయంపై ఈ ఎన్నికలలో ప్రజలు తీర్పు ఇచ్చే అవకాశం ఉంది. యూపీలో తండ్రీ కొడుకుల కలహాలతో కుదేలైన సమాజ్ వాదీ పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పే అవకాశం ఉంది. ఇక పంజాబ్ లో ప్రకాశ్ సింగ్ బాదల్‌కు రిటైర్మెంట్ తప్పదు. అలాగే హరిష్ రావత్ కు ఉత్తర ప్రదేశ్ లో , మణిపూర్ లో ఒక్రమ్ ఇబోబికి ఈ ఎన్నికలు అశిధారా వ్రతమే?

2019 ఎన్నికలకు నాంది పలికే యూపీ

ఉత్తరప్రదేశ్ లో ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్ వాదీ పార్టీ, మాయావతి నాయకత్వంలోని బహుజన సమాజ్ పార్టీ, భారతీయ జనతాపార్టీ 2017 అసెంబ్లీ ఎన్నికలలో ప్రధానంగా పోటీ పడుతున్నాయి. 2012లో తండ్రి వారసుడుగా ముఖ్యమంత్రి పదవి చేపట్టిన అఖిలేశ్ యాదవ్ చక్కటి అభివృద్ధి చేసి, తన పాలనా సామర్థ్యంపైనే ఓటర్లను తిరిగి గెలిపించాలని కోరుతున్నారు. మాయావతి అధికారానికి దూరం కావడంతో రాజ్యాధికారానికి దూరమైన బహుజనులు, దళిత, ముస్లిం వర్గాలు బిఎస్ పి జెండాపై సర్కార్







నెలకొల్పేందుకు సర్వం ఒడ్డి కృషి చేస్తున్నారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దాదాపు 14 ఏళ్లుగా గెలవలేకపోయిన యూపీలో ఈ సారి కాషాయం జెండా రెపరెపలాడాలని ఉవ్విళ్ళూరుతున్నారు. పెద్ద నోట్లతో దేశ ఆర్థిక వ్యవస్థ పెద్ద



కుదుపునకు గురైన తరువాత జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవి. నోట్ల రద్దుపై ఎన్నోకష్టాలు పడిన ప్రజలు మోడీ నిర్ణయంపై తన తీర్పును ఇవ్వనున్నారు. 403 స్థానాల యూపీలో 203 స్థానాలు గెలుచుకుంటే అధికారం దక్కినట్లే. ఫిబ్రవర 11 నుంచి మార్చి 8 వరకూ ఏడు విడతల్లో జరిగే ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారో చూడాలి. ప్రధాని నరేంద్ర మోడీ తానే కీలక పాత్ర ధారిగా ఈ ఎన్నికల్లో బీజేపీని నడుపుతున్నారు. ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయించలేదు. ఇక సమాజ్ వాదీ పార్టీ, గెలిస్తే, అఖిలేశ్, బీఎస్పీ గెలిస్తే మాయావతి ముఖ్యమంత్రి కావడంఖాయం. తొలిసారి బీ ఫారమ్ లో అభ్యర్థి ఫోటో,జాతీయత తప్పని సరి చేశారు. మొత్తం 14 కోట్ల 5 లక్షల ఓటర్లు భవిష్యత్ నేతను ఎన్నుకుంటారు. మాయావతి యూపీలో సర్వజన్ హితే .. సర్వజన్ సుఖే ర్యాలీలతో అటు బీజేపీ సర్కార్ ను, ఇటు అఖిలేశ్ సర్కార్‌ను దుమ్మెత్తి పోస్తున్నారు. ఇక బీజేపీ 14 ఏళ్లుగా అధికారానికి దూరమైంది. కేంద్రంలో మోడీ సర్కార్ అభివృద్ధే, అజెండాగా పోటీ చేస్తున్నది. కాంగ్రెస్ గతంలో ఢిల్లీ సీఎం షీలా దీక్షిత్ ను సిఎం అభ్యర్థిగా ప్రకటించి మొత్తం అన్ని స్థానాలకు పోటీ పడుతున్నా, ఎస్‌పీ కాంగ్రెస్ పొత్తు అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. సమాజ్ వాదీలో తండ్రీ కొడుకుల ఘర్షణ పెచ్చు పెరుగుతున్నా ప్రస్తుతానికి అఖిలేశ్ దే పైచేయిగా ఉంది.





మణిపూర్‌లో కాంగ్రెస్ కు అగ్నిపరీక్ష

ప్రస్తుతం మణిపూర్ అగ్నిగుండంగా మండుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ సిద్ధ పడడం ఆశ్చర్య పరచింది. మణిపూర్ ముఖ్యమంత్రి ఒక్రమ్ ఇబోబి సింగ్ 2012నుంచి ముఖ్యమంత్రిగా ఉన్నారు తిరిగి ముఖ్య మంత్రి అయ్యేందుకు సిద్ధపడుతు న్నారు. కాగా తొలిసారి అధికారంలోకి రావాలని భారతీయ జనతాపార్టీ కృషి చేస్తున్నది. మణిపూర్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో మార్చి 4,8 తేదీల్లో జరుగుతాయి. మణిపూర్ ముఖ్యమంత్రి ఇబోబి సింగ్ ఏడు కొత్త రాష్ట్రాల ఏర్పాటుతో మొదలైన హింసాకాండ ఇప్పటికీ ఆగలేదు. యునైటెడ్ నాగా కౌన్సిల్ జాతీయ రహదారుల నిర్బం ధం చేపట్టడంతో ఉత్పత్తుల రవాణా సజావుగా సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బిజేపి, నాగా పీపుల్స్ ఫ్రంట్ కలిసి పోటీ చేసే అవకాశం ఉంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిరెన్ రిజిజు బిజేపీ వ్యవహారాల్లో కీలక పాత్ర వహిస్తున్నారు. బీజేపీ అధికా రంలోకి వస్తే ఆయన ముఖ్య మంత్రి అయ్యే అవకాశం ఉంది. మరో నేత భబానంద కూడా బిజేపీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. అయితే మణిపూర్ లో స్థానికులలో ముఖ్యమంత్రి ఇబోబిసింగ్ కు చక్కటి మద్దతు ఉండడం విశేషం.





ఉత్తరాఖండ్ లో హరిష్ రావత్ కష్టాలు

ఉత్తరాఖండ్ లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి హరిష్ రావత్ తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటు న్నారు. ప్రతిపక్ష

మణిపూర్ షెడ్యూల్ (2 దశల్లో)

మొదటి దశ – 38 అసెంబ్లీలు
నోటిఫికేషన్: ఫిబ్రవరి 8
నామినేషన్లకు ఆఖరి తేదీ: ఫిబ్రవరి 15
నామినేషన్ల స్క్రూటినీ ముగింపు: ఫిబ్రవరి 16
నామినేషన్ల విత్ డ్రా: ఫిబ్రవరి 18
ఎన్నికలు: మార్చి 4

రెండవ దశ – 22 అసెంబ్లీలు
నోటిఫికేషన్: ఫిబ్రవరి 11
నామినేషన్లకు ఆఖరి తేదీ: ఫిబ్రవరి 18
నామినేషన్ల స్క్రూటినీ ముగింపు: ఫిబ్రవరి 20
నామినేషన్ల విత్ డ్రా: ఫిబ్రవరి 22
ఎన్నికలు: మార్చి 8

ఉత్తరాఖండ్ షెడ్యూల్:
నోటిఫికేషన్: జనవరి 20
నామినేషన్లకు ఆఖరి తేదీ: జనవరి 27
నామినేషన్ల స్క్రూటినీ ముగింపు: జనవరి 28
నామినేషన్ల విత్ డ్రా: జనవరి 30
ఎన్నికలు: ఫిబ్రవరి 15

పంజాబ్ షెడ్యూల్:
నోటిఫికేషన్: జనవరి 11
నామినేషన్లకు ఆఖరి తేదీ: జనవరి 18
నామినేషన్ల స్క్రూటినీ ముగింపు: జనవరి 26
నామినేషన్ల విత్ డ్రా: జనవరి 28
ఎన్నికలు: ఫిబ్రవరి 4

గోవా షెడ్యూల్:
నోటిఫికేషన్: జనవరి 11
నామినేషన్లకు ఆఖరి తేదీ: జనవరి 18
నామినేషన్ల స్క్రూటినీ ముగింపు: జనవరి 19
నామినేషన్ల విత్ డ్రా: జనవరి 21
ఎన్నికలు: ఫిబ్రవరి 4

నాయకుడుగా అజయ్ భట్ ఉన్నా, మాజీ ముఖ్యమంత్రి విజయ్ కుమార్ బహుగుణ బీజేపీలో చేరడంతో ఆ పార్టీ బలపడింది. 2017లో బీజేపీ అధికా రంలోకి వస్తుందని తాజా సర్వే చెబుతు న్నది. 70 మంది సభ్యుల అసెంబ్లీలో బీజేపీకి 39 స్థానాలు వచ్చే అవకాశం ఉంది. బీజేపీ 2007లో 32 స్థానాలు గెలుచుకున్నా అధికారాన్ని కొద్దిలో చేజార్చుకుంది. ఉత్తరాఖండ్ క్రాంతి దళ్, మాయావతి బీఎస్ పి నుంచి కాంగ్రెస్, బీజేపీకి కీలక పోటీ ఎదురయ్యే





అవకాశం ఉంది. అయితే బీజేపీ ఓటు బ్యాంక్ 40 శాతం ఉంటుందని, ప్రతిపక్షాలకు 39 శాతం ఓట్లు దక్కవచ్చునని సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి హరిష్ రావత్, కాంగ్రెస్‌కు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురుగాలి వీస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగానే ఉంది. హరిష్ రావత్ ప్రభుత్వాన్ని 2016లో రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించినా, సుప్రీం కోర్టులో పోరాడి హరిష్ రావత్ ప్రభుత్వాన్ని నిలుపుకున్నారు. విశ్వాస పరీక్ష నెగ్గారు ఆ ఉదంతంతో లభించిన సాను భూతి వల్ల తిరిగి అధికారంలోకి వస్తామని రావత్ నమ్ముతున్నారు. పీసీసీ అధ్యక్షుడు కిశోర్ ఉపాధ్యాయకు పెద్దగా సయోధ్యలేకపోవడం కాంగ్రెస్ పార్టీకి మరో మైనస్ పాయింట్. గతంలో పార్లమెంటుకు పోటీ చేసిన రాజ్ పుట్ నేత సత్పాల్ మహరాజ్ బీజేపీలో చేరడం, మరి కొంత మంది ఎమ్మెల్యేలు ఎన్నికల వేళ కాషాయి పార్టీ వైపు క్యూకట్టే ప్రమాదం ఉండడం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక పరిణామం. పార్టీలో హరిష్ రావత్ తప్ప ప్రజలను ఆకట్టుకునే బలమైన నాయకులు లేరు. హరిష్ రావత్ విజయం సాధిస్తే తప్ప, ఉత్తరాఖండ్ లో కాంగ్రెస్ తిరిగి అధికారం సాధించడం అసాధ్యమే.

బీజేపీ, ఆమ్ ఆద్మీ పక్షానే కీలపోటీ– (లక్ష్మీకాంత్ పర్సేకర్ , మనోహర్ పారికర్)

గోవా ముఖ్యమంత్రి లక్ష్మీకాంత్ పర్సేకర్ ఆధ్వర్యంలో బీజేపీకి, కాంగ్రెస్ నుంచి కన్నా, అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి కీలక పోటీ ఎదురవుతున్నది. ముఖ్యమంత్రి కన్నా, బీజేపీ ఎన్నికల రంగంలో మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర రక్షణ శాఖమంత్రి మనోహర్ పారికర్ ఎక్కువ చక్రం తిప్పుతున్నారు. ఆయనకు గల ప్రజాదరణ చాలా ఎక్కువ. ఈ నేపథ్యంలోనే

> ముఖ్యమంత్రి ఇబోబి సింగ్ ఏడు కొత్త రాష్ట్రాల ఏర్పాటుతో మొదలైన హింసాకాండ ఇప్పటికీ ఆగలేదు. యునైటెడ్ నాగా కౌన్సిల్ జాతీయ రహదారుల నిర్బం ధం చేపట్టడంతో ఉత్పత్తుల రవాణా సజావుగా సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బిజేపి, నాగా పీపుల్స్ ఫ్రంట్ కలిసి పోటీ చేసే అవకాశం ఉంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిరెన్ రిజిజు బిజేపీ వ్యవహారాల్లో కీలక పాత్ర వహిస్తున్నారు.

విడిపిఎ అసోసియేట్స్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధించి తీరుతుందని స్పష్టమైంది. రెండో పార్టీగా కాంగ్రెస్ లేదా, ఆమ్ ఆద్మీపార్టీ వస్తాయని ఆ సర్వే ఫలితాలు చెబుతున్నాయి. 2017 అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న గోవాలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతు న్నాయి. ఇక కౌటిల్య ఓటర్ ఇంటిలిజెన్స్ సర్వే ప్రకారం ఈ రోజున అసెంబ్లీ ఎన్నికలు జరిగితే, ఆమ్ ఆద్మీ పార్టీ అతిపెద్ద పార్టీగా అసెంబ్లీలో ఏర్పడే అవకాశం ఉంది. ఓటర్ల విశ్వాసం తిరిగి పెంపొందించుకోని పక్షంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. మనోహర్ పారికర్ తిరిగి ముఖ్యమంత్రి అభ్యర్థి అయిన పక్షంలో పార్టీ అదృష్టరేఖ తిరగబడే అవకాశం ఉందని తాజా సర్వే లో స్పష్టమైంది.

గోవా అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ అధికార భారతీయ జనతా పార్టీ,





కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

పంజాబ్‌లో కాంగ్రెస్ హవాకు అడ్డేది? పంజాబ్ లో ముఖ్యమంత్రి ప్రకాశ్ సింగ్ బాదల్, డిప్యూటీ ముఖ్యమంత్రి, అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్ బీర్ సింగ్ కు కెప్టెన్ అమరిందర్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నుంచి కీలకపోటీ ఎదురవుతున్నది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి గట్టి పోటీనే ఎదురవుతున్నది. పంజాబ్ లో కాంగ్రెస్ హవా నడుస్తున్నది. కెప్టెన్ అమరిందర్ సింగ్ ప్రచారంలో కేక పుట్టిస్తున్నారు. అయితే కాంగ్రెస్ విజయావకాశాలకు తిరుగు బాటు అభ్యర్థులే గండి కొట్టే ప్రమాదం కనిపిస్తున్నది. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికకు గెలుపు గుర్రాలే ప్రాతిపదిక అయింది. పంజాబ్‌లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థి అమరిందర్ సింగ్ ఈ చక్రం తిప్పుతున్నాడు.

శిరోమణి గురుద్వారా పాంథక్ కమిటీ లోని పాంథిక్ నాయకులు అకాలీ దళ్ ను విడిచి పోతున్నారు. శిరోమణి గురుద్వారా పాంథక్ కమిటీ రాష్ట్రంలోని గురుద్వారాలు, సిక్కు మత సంస్థలను నిర్వహించే సంస్థ. శిరోమణి అకాలిదళ్ ఆధ్వర్యంలోనే శిరోమణి గురుద్వారా పాంథక్ కమిటీ ఉంటుంది. ఈ రాక వల్ల పార్టీ బలోపేత మైందని అకాలీదళ్ అధ్యక్షుడు సుఖబీర్ బాదల్ అంటున్నారు. కాంగ్రెస్ కు పట్టుకొమ్మలైన సంగ్రూర్, బర్నాలా, వంటి ప్రాంతాలలో పార్టీ సీనియర్ నాయకులు అకాలీదళ్ వైపు చూస్తున్నారని, నేడో రేపో చేరబోతున్నారని పేర్కొన్నారు.

ఇక ఆమ్ ఆద్మీ పారీ దళిత్, ప్రవాస భారతీయుల లక్ష్యంగా సాగుతున్నది.

శిరోమణి అకాలీదళ్ – బిజేపీ కూటమి, ఆమ్ ఆద్మీ పార్టీతో పోలిస్తే, కాంగ్రెస్ విజయావకాశాలను రోజు రోజుకూ పెంచుకుంటున్నది. 2007, 2012 లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ ఈ సారి ఎలాగైనా విజయం సాధించి అధికారం చేపట్టాలని కోరుకుంటున్నది. అమరిందర్ సింగ్‌కు పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టపెట్టడం, పార్టీలో కొత్త ఉత్సాహాన్ని, ఊపును తెచ్చింది. పార్టీ ఎన్నికల ప్రచార వ్యూహకర్త కొత్త కొత్త వ్యూహాలను రచిస్తూ, దేశంలో ముఖ్యంగా పంజాబ్ లో పార్టీ పునరుజ్జీవనానికి గట్టి కృషి చేస్తున్నారు.

వింతలు- విడ్డూరాలు



ఇంగ్లీష్ భాషలో అచ్చులన్నీ రివర్స్ లో ఉండే ఏకైక పదము

సగటు మనిషి ఏడాదికి దాదాపు 6,205,000 సార్లు రెప్పలు ఆర్పుతాడు!





ఆర్మాడిల్లోలు సగటున రోజుకు 18 గంటలు నిద్రలోనే ఉంటాయి!



మహాసముద్రాల సగటు లోతు 3 కిలోమీటర్లు

పండ్లలో ఎక్కువ కేలరీలనిచ్చేది అవోకేడో పండ్లు. వంద గ్రాములకి 167 కేలరీలనిస్తాయి!





Avocado



ఆసియా ఖండం 30 శాతం భూభాగాన్ని ఆక్రమిస్తే, ప్రపంచ జనాభాలో 60 శాతం ఇక్కడే ఉన్నారు!

population in Asia- 4.14 billion(2011)



పుస్తకాలు మాత్రం చదివితే చాలదు, వాటితోపాటు మనుష్యుల్ని కూడా చదవడం నేర్చుకో, అన్నిటికంటే ముఖ్యంగా నిన్ను నువ్వు చదువుకో !-క్వార్లెన్

కథ

తప్పుచేశానా?

సాయంత్రం నాలుగు గంటలైంది...

నేను చేరాలనుకుంటున్న ఇన్‌కంటాక్స్ ఆఫీసు వైపు కారు పరుగులు తీస్తోంది.

నల్లని మబ్బుల నుండి ఏ క్షణంలోనైనా వాన పడేలా ఉంది.

డ్రైవర్ సడన్ బ్రేక్ వేసేసరికి ఎగిరిపడి ముందుకు చూశాను. ఎదురుగా అరవై ఏళ్ళ వృద్ధుడు...!రోడ్డుపైన వెల్లకిలా పడుండి..గిల గిలా తన్నుకుంటున్నాడు.పక్ష



వాతం వచ్చినట్లుగా 'నోరు' వంకరలు పోతోంది. నిస్స హాయ స్థితిలో ఏదేదో అంటున్నాడు...నాలో ఎటువంటి స్పందన కలుగలేదు ఆ సమయంలో ...సాటి మనిషి కష్టాల్లో ఉన్నాడు.. పైగా వృద్ధుడు..! అతడెంత కోటీశ్వరుడైనా ఈ సమయంలో అతనికి తక్షణ వైద్యసహాయమందాలి. అతని అనారోగ్యమేమిటో తెలుసుకోవాలి..! కానీ నేనా ప్రయత్నం చేయలేదు.

నేనో బిజినెస్ మాగ్నట్‌ను కావడం వల్ల.. పని పూర్తి చేసుకోవడమే నా ప్రథమ ప్రాధాన్యం ..నేను అతనికి ఏ రకంగా సహాయపడగలను..!

ఆఫీస్‌లో నా పని పూర్తవడానికి దాదాపు గంట సమయం పడుతుంది. నేను స్వయంగా ఆ వృద్ధునికి పరిచర్యలు చేసే అవకాశం లేకున్నా...

డ్రైవర్‌కి చెప్పి కారులో అతన్ని ఆసుపత్రిలో చేర్పించవచ్చు. అవసరమైన ఖర్చులు కూడా చేయవచ్చు. .. కోట్లాది రూపాయల నా సంపాదనలో అతని కోసం ఖర్చయ్యేది కేవలం వేలల్లోనే..!అది నాకు పెద్ద భారం కాదు. కానీ నేను ఏ రకంగా సహాయం చేసే ప్రయత్నం చేయలేదు. కేవలం నా చూపులు మాత్రం కొద్ది నిమిషాల పాటు అటుంచి, ఆఫీస్ లోపలికి దూరిపోయాను.

నామనసులో ఎడతెరిపి లేకుండా ఆలోచనలు మెదులుతున్నాయ్ .అతనికెందుకో సాయపడలేకపోతున్నాను..? పాపం అతనెంతటి వేదనను అనుభవిస్తున్నాడో..?నా మనసు రాయిగా మారిపోయిందని నాకన్పిస్తోంది.నేనతనికి ఏ సాయం చేసినా ..నా గౌరవం పెరుగుతుందే తప్ప...తగ్గదు.కానీ నేనా పనిని చేయలేకపోతున్నాను..ఎందుకని !!! నా అంతరాత్మను నేనే ప్రశ్నించుకున్నాను. కళ్ళ ముందే అన్యాయం జరుగుతున్నా ..ఎవరూ ఆపడానికి సాహసించలేకపోయారంటే ..దానికో అర్ధముంది .కొన్ని సందర్భాల్లో అవతలి వ్యక్తులు మనపై కక్ష కట్టి ..మనల్నేమైనా ఇబ్బందులకు గురి చేయొచ్చనే భయం ఉంటుంది. ఇక్కడున్న పరిస్థితి అది కాదు. ..అనుకోకుండా వచ్చిన అనారోగ్య సమస్యని ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేని వ్యక్తి ..మూగావేదన..ఎవర్నైనా స్పందింపజేస్తుంది.

ఘర్షణతో నిండిపోయిన నామనస్సు ..క్షణ క్షణం నేను చేసిన తప్పును ఎత్తి చూపుతోంది. కష్టంలో వున్న సాటి వ్యక్తికి సహాయపడలేని బ్రతుకెందుకు ? అని నిందిస్తోంది...వెంటనే అతనికి వైద్య సహాయం అందించడం వలన అతన్ని ప్రాణాపాయం నుండి తప్పించవచ్చు. అతనిపై ఆధారపడిన కుటుంబానికున్న ఆసరాను నిలిపి గమనించవచ్చు. మనకూ ఓ కుటుంబాన్ని నిలబెట్టామన్న సంతృప్తి ఉంటుంది. వారికీ మనపట్ల కృతజ్ఞతా భావం ఉంటుంది.

కానీ అతనికి సహాయ పడకపోవడం వలన ...ఈ అనుభూతులన్నీ మనకు దూరమవుతాయి. పైగా ఇదేం ప్రమాదం కూడా కాదు..పోలీసులకు ఫిర్యాదు చేస్తేనే గాని..ఆసుపత్రిలో చేర్చకుండా ఉండటానికి..!! అయినా ఎందుకని..నేను నిరాసక్తతతో ఉన్నాను.. . అకారణంగా ఓవ్యక్తిని నిర్జీవంగా మారిపోయేందుకు ..మనమెందుకు దోహదపడాలి...కొంచెం మనసుంటే చాలు..! అతన్ని ఆ అపాయం నుంచి గట్టెక్కించవచ్చు.

ముప్పిరిగొన్న ఆలోచనలు..ప్రశాంతంగా ఉండనీయట్లేదు. ఒక్క చిన్న సహాయం చేసేస్తే ...మనస్సు హాయిగా ఉంటుంది. ఎంతో సంతృప్తి లభిస్తుంది. విజయ గర్వంతో ముందుకు సాగిపోవచ్చు. ...లేకుంటే !పాపభీతితో ..అంత: సంఘర్షణతో ..అశాంతితో అతలాకుతలం కావాల్సిందే !

అతని కన్నా ఎక్కువగా నేనెందుకు బాధపడాలి?నాలో మొదలైన అంతర్మథనం నన్ను నిలవనీయటం లేదు. నా పనింకా పూర్తి కానే కాలేదు. అయినా సరే ఆగలేక గబ గబా బయటకు పరుగెత్తాను. ఆతృతగా నా కళ్ళు వెతుకుతున్నాయి అతని కోసం. "సార్ కార్ రెడీ పెట్టేయనా సర్" ఉరుకు పరుగులతో వచ్చాడు కార్ డ్రైవర్ . నేనింకేమీ పట్టించుకునే స్థితిలో లేను.

ముందుకు నడిచాను. అక్కడంతా పెద్ద సమూహం.. ఆ వృద్ధుడి చుట్టూ దాదాపు పది మందికి పైగా బాలబాలికలు..!

అంతా ఎల్‌కేజి, యుకేజీ, ఒకటి రెండు తరగతుల వాళ్ళు!!

" ఇది గట్టిగా పట్టుకో తాతయ్యా.." ఓ ముగ్గురు పిల్లలు అతని చేతిలోకి స్కేలును బలవంతంగా తోస్తున్నారు.

" వాటర్ తాగండి...తాగిపించనా " అంటూ ఓ బాలిక తన వాటర్ బాటిల్ నుంచి నీరును అతనికి పట్టడానికి ప్రయత్నిస్తోంది...ముద్దులొలుకుతూ..!అప్పటికే చుట్టూ ఉన్న నలుగురైదుగురు బాలలు తమ వాటర్ బాటిల్స్ మూతలు విప్పి అతనికి నీరు పట్టించడానికి సిద్ధపడ్డారు. తమ ఇంట్లో మనిషే ..అన్నట్లుగా ఎంతో ఆందోళనతో ఉన్న వారు అతన్ని కూర్చోపెట్టి ...ముఖంపై నీళ్ళు చల్లి సపర్యలు చేస్తున్నారు...

నాకంతా ఆశ్చర్యంగా వుంది. ముక్కుపచ్చలారని బాలలు ! మధర్ థెరిసా స్థాయికి , ఎంతో ఎత్తుకు ఎదిగిన వారి మనసులు!!! నాకెంతో సిగ్గుగా అనిపించింది. నామీద నాకే అసహ్యమనిపించింది.

పసి పిల్లలైతేనేం.. వాళ్ళ ముందు నేను దిగదుడుపే !! అన్నీ ఉండీ.. అవకాశం ఉండి కూడా ..నేనేమి చేయలేకపోయాను..ఏమీ లేకపోయినా ..పసిడి మనస్సుతో ..అతన్ని ప్రాణాపాయం నుండి రక్షించారా పిల్లలు!!! నేనతనికి చేయటానికి ఇంకేమీ మిగల్లేదు.

డబ్బు సంపాదించే అవకాశం అందరికీ ఉంటుంది. సేవ చేసే భాగ్యం కొందరికే లభిస్తుంది... ఆ అవకాశాన్ని చేజార్చుకున్న అభాగ్యుడిని !

నిరాశతో శూన్యంలోకి చూశాను. " ఇంకెప్పుడూ అవకాశాలను వదులుకోకూడదు" గట్టిగా తీర్మానించుకొని కొంచెం స్థిమితపడ్డ మనస్సుతో కారెక్కాను.

- యం.వి.జె . భువనేశ్వరరావు

బొప్పాయితో బోలెడు ఉపయోగాలు

♦ బొప్పాయిలో విటమిన్ సి, విటమిన్ ఇ సమృద్ధిగా ఉన్నాయి. వీటికితోడు బీటాకెరోటిన్ కూడా అధిక మొత్తంలో ఉంది. ఈ మూడు యాంటీ ఆక్సిడెంట్ గుణగణాలు కల్గినవికావడంతో బొప్పాయి పండులో యాంటీఆక్సిడెంట్స్ లక్షణం సమృద్ధిగా ఉన్నదని అంగీకరించాలి.

♦ షుగర్ వ్యాధిలో రక్తనాళాలు పూడుకుపోయి గుండెకు చేటు చేసే ఎథెరోస్లెరోసిస్ ను సరిచేయడానికి బొప్పాయి కీలకపాత్ర వహిస్తుంది.

♦ అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడేవారునిత్యం బొప్పాయిని ఆహారంగా తీసుకుంటే నెలరోజుల్లో ఏ మందులు అవసరం లేకుండానే కొలెస్ట్రాల్ నియంత్రించవచ్చు.

♦ బొప్పాయి విత్తులు నూరి ఆ జ్యూను ఒక చెంచా, పది నిమ్మరసం చుక్కలు కలిపి రోజూ మూడు పూటలా తీసుకుంటుంటే లివర్ వ్యాధికి మందుగా ఉపకరిస్తుంది. రోగికి ప్రాణాపాయం తొలగిపోతుంది.

♦ ఆస్తమా, ఆర్థ్రిటిస్, రుమటాయిడ్ ఆస్టియో ఆర్థ్రయిటిస్ వంటి వ్యాధుల్లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి ఆయా వ్యాధుల ఉధృతాన్ని తగ్గించవచ్చు.

- శ్రీమతి గుడిపాటి ఇందిరా కామేశ్వరి

పిల్లలకు ఆహారమివ్వండిలా...

చిన్న పిల్లలకు ఎంత ఆహారం ఇవ్వాలి అన్న ప్రశ్న ప్రతి తల్లిని వేదిస్తుంది. ఇదిగో ఈ పట్టిక ఆధారంగా ఆహారం అందిస్తే సరి.

0-3 నెలల పిల్లలకి...

బేబీ ఎప్పుడు కావాలంటే అప్పుడు తల్లి పాలు ఇవ్వాలి. తల్లిపాలు సరిపోకపోతే పోతపాలు పట్టించాలి. 0-15 రోజుల బేబీకి ఒక పాళ్లు పాలు, రెండు పాళ్లు నీళ్లు. రెండు వారాల పాపాయికి రెండు పాళ్లు పాలు, ఒక పాలు నీళ్లు. 6 వారాల నుంచి 3 నెలల పాపాయికి మూడు పాళ్లు పాలు. ఒక పాలు నీళ్లు. 3 నెలల నుంచి నీళ్లు కలపని చిక్కటి పాలు పట్టొచ్చు. ఒక వేళ పాప సరిగ్గా జీరం చేసుకోవడం లేదని అనిపిస్తే తగినంత నీళ్లు కలిపి, తర్వాత నీటి శాతాన్ని తగ్గించాలి.

3-6 నెలల పాపాయికి...

తల్లిపాలు, పోతపాలు, మెత్తగా వండిన అన్నం లేక ఉప్మా రవ్వ, లేదా సగ్గుబియ్యం, కొద్దిగా పప్పు కూడా కలపాలి. మెత్తగా ఉడికించిన బంగాళా దుంప, టమోటో, గుజ్జు, అరటి పండు. 1-2 టీస్పూన్లు, ఉడికించిన మెత్తని గుడ్డు.

6-9 నెలల పాపాయికి...

తల్లిపాలు, పోతపాలు, ఇంకా పైన పేర్కొన్న ఆహారంలో అరకప్పు వరకూ ఇవ్వొచ్చు.


9- 1 సంవత్సరాల పిల్లలకి...

పోతపాలు, పైన చెప్పిన ఆహారంలో బ్రెడ్, చపాతీ, జావ... వండిన మెత్తటి కూరగాయలు మెత్తగా వుడికించిన వండిన మాంసాహారం సూప్స్ ఇవ్వొచ్చు.

2-5 సంవత్సరాల పిల్లలకి...

ఇడ్లీ, రాగి జావ, బ్రెడ్ వీటిలో ఏదో ఒక దానితో పాటు పాలు ఒక గ్లాసు, మధ్యలో ఒక పండు, లంచ్‌లో అన్నం లేక చపాతీ, పప్పు కూరగాయలు, పెరుగు, సాయంత్రం పాలు, వేయించిన పల్లీలు, లేదా ఉడకబెట్టిన శనగలు, లేక గుడ్డు లేక అరటిపండు. రాత్రి భోజనానికి అన్నం లేక పెరుగు, కూరగాయలు, రాత్రి పడుకోబేయే ముందు పాలు ఇవ్వొచ్చు.

సూర్య బుడత



• పద్యాలు తెలుసుకుందామా

నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు
తళుకుబెళుకు రాళ్ళు తట్టెడేల?
చాటు పద్యములను చాలదా ఒక్కటి
విశ్వదాభిరామ వినుర వేమ

తాత్పర్యం: నిజమైన మంచి నీలము ఒక్కటున్నాదానికి విలువ వుంటుంది కాని బుట్టనిండుగా తళుకు రాళ్ళకు విలువ వుండదు. అలాగే మంచి పద్యం ఒక్కటీ చాలును కదా.



అమాయకత్వం

భద్రపురం గ్రామంలో ఆనందాచారి అనే గురువు, భాస్కరం అనే శిష్యుడు ఉండేవారు. భాస్కరం చాలా అమాయకుడు. ఏ పని చెప్పినా సులువుగా అర్థం చేసుకోలేకపోయేవాడు. అయినా గురువుగారు శిష్యుడు అనాథ కావడంతో తన వద్దనే అట్టిపెట్టుకున్నాడు.


ఆనందాచారి కొత్త ఇల్లు కట్టుకుని గృహప్రవేశం చేశాడు. తర్వాత ఒక బండి తెచ్చి, బండిలో సామాన్లు పెట్టి శిష్యుడిని పిలిచి 'నాయనా! బండిలో సామాను తీసుకుని మనం కొత్త ఇంటికి వెళదాం! నేను బండి ముందు వెళుతుంటాను. నువ్వు బండి వెనుక నడుస్తూ కింద పడిపోయినవి తీసి బండిలో వేస్తూ ఉండు' అని చెప్పాడు 'అలాగే గురువుగారూ!' అన్నాడు భాస్కరం.

బండి బయల్దేరింది. ఆనందాచారి బండి ముందు వెళుతున్నాడు. భాస్కరం బండి వెనుక నడుస్తున్నాడు. బండి కొత్త ఇంటికి చేరుకుంది. సామాను దింపుదామని ఆనందాచారి వెనక్కు వచ్చి చూస్తే బండిలో సామాను నిండా పేడ ముద్దలు వేసి వున్నాయి. శిష్యుడిని పిలిచి 'ఇదేమిట్రా భాస్కరం! బండిలో సామాను మీద పేడ వేశావు?' అని అడగ్గా భాస్కరం అమాయకంగా 'గురువుగారూ! మీరే కదా కింద పడిపోయినవి తీసి బండ్లో వేయమన్నారు. దారి పొడవునా బండికి కట్టినఎద్దు పేడ కింద పడిపోతున్నదండీ, అందుకే తీసి బండిలో వేశానండీ' అని బదులిచ్చాడు.


శిష్యుడి అమాయకత్వానికి జాలిపడాలో, సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను అంతా కడిగి శుభ్రం చేసే ప్రయత్నంలో పడ్డాడు ఆనందాచారి.

కథలోని నీతి: పెద్దలు చెప్పిన విషయంలో అర్థానిన చక్కగా గ్రహించి పనిచేయాలే తప్ప తెలివి తక్కువ పనులు చేయరాదు.

పిల్లలూ ఈ తల్లీ పిల్లల్ని కలపండి చూద్దాం... ఇక్కడున్న బొమ్మలను జతచేయండి




దారిని చూపండి



ఈ జంతువులన్నీ బయటకు వెళ్ళి జూకి వెళ్ళే దానికి మర్చిపోయాయంట ఈ జంతువులకి జూలోకి ఎలా వెళ్ళాలో దారిని చూపించండి

రంగులు వేయండి

పిల్లలూ ఈ గుర్రానికి దాని పిల్లకు మంచి రంగును చూసి వేయండి



చుక్కలు కలపండి

బుడ్డి బుడ్డి పిల్లలూ మీకు ఎ,బి,సి,డిలు తెలుసా అయితే కలపండి చూద్దాం



తేడాలు గుర్తించండి

పిల్లకాయలు ఈ బొమ్మలో తేడాలని గుర్తిద్దామా!





తాను పాపం చేయలేదని చెప్పుకునే హక్కు ఏ మనిషికి లేదు. జంతువులు మాత్రమే పాపరహితమైనవి.-రివరెండ్ అడ్ హేన్స్

వాత్సాయన



ఆమెను ఎవుడూ సరిదిద్దడానికి ప్రయత్నించకండి ఆమెను పూర్తిగా అంగీకరించండి, ఆమె లోపాలను ఎత్తి చూపకండి. బహుశ, మీరు అవుడవుడు మీ అభిప్రాయాలను పంచుకున్నప్పటికీ ఆమె మారడానికి ప్రయత్నించక పోవచ్చు.

మీరు మంచి పార్ట్నర్ అని ఎప్పుడు అనిపించుకుంటారు

కొంతమంది వారితో జీవితం పంచుకోవాలి అనుకునే వారికోసం ఒక మంచి భాగస్వామిగా రూపొందిచబడతారు. కొంతమంది మంచి భాగస్వామిగా ఎలా ఉండాలో తెలుసుకోవాలి. వంటరిగా ఉండడం అనేది చాలా సౌకర్యవంతంగా ఉంటుంది కానీ వంటరితనం చాలా బాధతో కూడినది. కానీ ఎవరోకరితో ఉండాలి అనుకుంటే సర్దుబాట్లు తప్పనిసరి, కానీ మీకు ఒక తోడు ఉంటే మీ జీవితం ఆనందంగా ఉంటుంది. అందువల్ల, మీరు ఒక మంచి భాగస్వామి కావాలంటే ఏమి నేర్చుకోవాలి? వాటికీ సంబంధించిన కొన్ని చిహ్నాలను చదవండి.....

ఇది కూడా చదవండి: పడకగదిలో ఆమె చాలా బాగుండడానికి 7 చిహ్నాలు మీరు ఆమెను జడ్జ్ చేయొద్దు, ప్రజలు వివిధ లక్షణాలు కలిగి ఉంటారు, అటువంటి చాలా లక్షణాలు కలిగిన వారు మంచి' లేదా చెడు' లేబుల్స్ ని పొందుతారు. కానీ మీరు మీ భాగస్వామిని జడ్జ్ చేయకూడదు అనుకోవడంలో ఆ లేబుల్స్ లు అర్థం లేనివి. మీరు ఆమెను ఇష్టపడుతున్నారు.

ఆమె సంతోషమే మీ లక్ష్యం ఎల్లప్పుడూ ఆమెను సంతోషంగా

> **ఆమె మిమ్మల్ని నిర్దేశించే వరకు మీరు ఆగలేరు మీ లక్షణాలు లేదా ప్రవర్తన ఆమెకు కష్టంగా ఉంటే, ఆమె తన సమస్యను నిర్దేశించే లోపే మీరు మీ లక్షణాలను మార్చుకోవడానికి త్వరగా ప్రయత్నించండి.**

ఉంచడానికి మీరు ప్రయత్నిస్తారు. అయితే, మిమ్మల్ని మీరు ఇష్టపడతారు, మిమ్మల్ని మీరు సంతోషంగా ఉంచడానికి కొన్ని పనులు చేయాలి కానీ ప్రధానంగా మీ దృాఎష్టి అంతా ఆమె చిరునవ్వుపై ఉంటుంది.

ఆమె మిమ్మల్ని నిర్దేశించే వరకు మీరు ఆగలేరు మీ లక్షణాలు లేదా ప్రవర్తన ఆమెకు కష్టంగా ఉంటే, ఆమె తన సమస్యను నిర్దేశించే లోపే మీరు మీ లక్షణాలను మార్చుకోవడానికి త్వరగా ప్రయత్నించండి.

ఆమెతో వాదించి గెలవాలని అనుకోవద్దు కొన్నిసార్లు మౌనంగా ఉండడమే మంచిది. ఎల్లప్పుడూ ఖచ్చితంగా ఉండాల్సిన అవసరం లేదు. అందువల్ల, వాదన జరిగినవుడు ఆమెకు గెలిచే అవకాశం ఇవ్వు.

క్షమించమని అడగడానికి వెనుకాడోద్దు మీరు ఖచ్చితం కాదని మీకు తెలుసు. అందువల్ల, మీరు తప్పుచేసినవుడు, క్షమించమని అడగడానికి సంకోచించవద్దు.



లక్కీ నంబర్

108 సంఖ్యకు ఎందుకంత ప్రాధాన్యం

హైందవ సంస్కృతీ సంప్రదాయాలలో 108 సంఖ్యకు ప్రత్యేక స్థానం ఉంది. ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో ఉపయోగించే పవిత్ర మాలలో 108 వూసలు ఉంటాయి. ఒక్క హిందూ సంప్రదాయల్లోనే కాకుండా బౌద్ధం, సిక్కు, జైన మతాచారాల్లో సైతం ఈ సంఖ్యకు ప్రాధాన్యం ఉంది. మంత్రోచ్ఛారణకు 108 సార్లు చేయడం ఆచారం. జపాన్‌లోని జైన దేవాలయాల్లో కొత్త సంవత్సరం ఆరంభం నాడు 108 సార్లు గంటలు కొడతారు.



ఎందుకీ సంఖ్యకు ఇంతటి ప్రాధాన్యం..? అని చూస్తే... మన ప్రాచీన ఋషులు గొప్ప గణాంకవేత్తలు, నిజానికి మన సంఖ్యా వ్యవస్థను గుర్తించినది వారే. ఈ సంఖ్యకు ప్రాధాన్యాన్ని వారే సంతరించి పెట్టారు. వూర్తిస్థాయి మనుగడకు 108 సంఖ్య ప్రాధాన్యతను వహిస్తుంది.

★ తొమ్మిది సంఖ్యకు పరివూర్ణత్వాన్ని ప్రతిబింబిస్తుంది. 108ని కూడితే వచ్చేది తొమ్మిది. అంతేకాదు ఏ సంఖ్యను 9 సార్లు హెచ్చించి, కూడినా వచ్చే సంఖ్య తొమ్మిదే.

★ తొమ్మిది గ్రహాలు 12 రాశుల ద్వారా ప్రయాణిస్తాయి. వాటిని గుణించగా అంటే 9 12 = 108 వస్తుంది.

★ 27 నక్షత్రాలలో ఒక్కోదానికి నాలుగు పాదాలుంటాయి. 27 నక్షత్రాలు అగ్ని, భూమి, గాలి, నీరు అన్న నాలుగు అంశాలపై విస్తరించి వుంటాయి. అంటే 27 4 = 108.

★ ప్రాచీనకాలం నాటి తాళపత్ర గ్రంథాల్ని అనుసరించి విశ్వం 108 అంశాల కలయికతో ఏర్పడింది.

నా పేరు NAGESHWARAIAH. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాను. సలహా ఇవ్వండి.

– నాగేశ్వరయ్య, రామగుండం

NAGESHWARAIAH = 34 (10 హచ్చులు: 24 హల్లులు 0=1, 24=6 ఉన్నాయి). ఒకటికి సూర్యుడు, 6 కి శుక్రుడు అధిపతులు.

ఈ రెంటి విరుద్ధ స్వభావం వలన మీకు ఆరోగ్యసమస్యలు, ఆర్థిక సమస్యలు కలుగుతుంటాయి. మీ పేరుని NAAGESWWARAIAH అని రోజుకి 41 సార్లు 41 రోజులు 5 కోర్సుల పాటు వ్రాయండి.

నా పేరు ఏసురత్నం. అంతా నన్ను రత్నం అని పిలుస్తారు. నా పుట్టినతేదీ 28-5-1973. నా జీవితంలో ఎటువంటి అభివృద్ధి లేదు. పేరులో తగిన మార్పులు సూచించండి.

– ఏసురత్నం, కర్నూలు

మీ పేరును RATNOM అని రోజుకి 28 సార్లు 28 రోజులు రాయాలి. అలా 5 కోర్సులు రాయండి. మీరు YESU RATNOM అని కూడా మీ పేరును వాడవచ్చు. ఎట్టిపరిస్థితిలోనూ మీ ఇంటిపేరులోని టి అనే అక్షరాన్ని మీ పేరుకు ముందు వాడకండి. ఇక మీకు అంతా శుభాలే జరుగుతాయి.

★★★

మా బాబు పేరు గోవింద్. డేట్ ఆఫ్ బర్త్ 2-4-1998. మార్పులు తెలపండి.

– రాజేంద్ర, హైదరాబాద్

ఇందులో ఫ్యామిలీ క్వారల్ నంబర్ 18 ఉంది. అందుచేత ఎప్పుడూ టెన్షన్, యాంగ్జైటీ ఉం టుంది. చదువుకూడా అంతంతమాత్రంగానే సాగుతుంది. మీ బాబు పేరును GOVVIND గా మార్పుచేయిస్తే అతనికి అన్నివిధాలుగా బాగుంటుంది.

★★★

నా పేరు నరసింహ. పుట్టినతేదీ 20-5-89. నేను జీవితంలో ఎంతో ఎదగాలనుకుంటున్నాను.

– నరసింహ, ఒంగోలు

నరసింహ అనే మీ పేరులో కలిసిరాని నంబర్లు ఉన్నాయి. దాని వలన మీకు అన్నీ సమస్యలే. మీరు అనుకున్నవి ఏవీ సవ్యంగా... అనుకూలంగా జరగవు. మీరు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలంటే... వెంటనే మీ పేరులో ఉన్న ఆంగ్ల అక్షరాలను సంఖ్యా శాస్త్రం ప్రకారం మార్పులు చేసుకుంటే... మీకు కలిసివస్తుంది. మీ కష్టాలు తొలగి ముందు ముందు ఉన్నత పదవులు పొందే యోగం పొందుతారు. ముందు మీ పేరును NARA SIMHAW గా మార్పుచేసుకోండి. దాని మొత్తం నెంబర్ 32గా మార్పు చేయడం జరిగింది. ఇది అత్యం త ప్రభావవంత మైన నంబర్. దీని ప్రభావంతో మీరు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు. 2, 7, 8 మీ లక్కీ నెంబర్లు. మీరు ఈ పేరును 32 రోజులు 32 సార్లు 5 కోర్సులుగా రాసుకోండి.

జాతకం

నక్షత్రాలలో చేయదగ్గ పనులు

అశ్వని : గర్భాదానం, నామకరణం, రథారోహణం, పుర ప్రవేశం, కృషి, వైద్యం, చౌలం, బీజావాపం, మంత్రోప దేశం, గృహారంభం, యాత్ర, వర్తకం, వ్యవసాయం, ప్రయోగం, అన్నప్రాశన, పట్టాభిషేకం, వనప్రతిష్ఠ, వ్రాతపని, ఉద్యోగారంభం, క్రతువులు, ఉపనయనం, విద్యారం భం, వాస్తుకర్మలు, స్త్రీ సంపర్కం, చిత్రలేఖనం.

భరణి : యుద్ధారంభం, కొట్లాటలు, వధ, బంధనం, సాహసకర్మ, అగ్నికర్మలు, శస్త్రకర్మ, అనృతం, తాంత్రికం, జూదాలు, అభిచారకర్మ, దొంగతనం, మంత్ర పునశ్చరణ, బిల ప్రవేశం, సేవక స్వీకారం, ధనగ్రహణం.

కృత్తిక : అప్పుతీర్చడం, దుష్టకృత్యాలు, ధనం దాచడం, ధాతువాదం, ఔషధసేవ, అగ్నిసం బంధ లోహకార్యాలు, పశువిక్రయం, ఓషధీక రణ, మంత్ర స్వీకారం.

రోహిణి : పుంసవనం, నామకరణం, వివాదం, చౌలం, సీమంతం, అన్నప్రాశన, ఉపనయనం, యజ్ఞయాగాదులు, శాంతి, పౌష్టిక కర్మలు, హోమ కర్మలు, వాస్తుకర్మలు, నూతన వస్త్రధారణ, ఆభరణ ధారణ, విద్యారంభం, పదవీ స్వీకారం, ఉపదేశాలు, గృహప్రవేశం, కృష్యారంభం.

మృగశిర :ప్రయాణం, ఉద్యోగారంభం, దేవతా ప్రతిష్ఠ, ఆభరణధారణ, సీమంతం, గృహారంభం, ఉపనయనం, అక్షరాభ్యాసం, వ్రతాలు, కృష్యారంభం, నాకరణం, వివాహం, చౌలం, విద్యారంభం.

ఆర్ద్ర : ఆయుధక్రియ, గర్భాధానం, ఈశ్వర ప్రతిష్ఠ, అక్షరాభ్యాసం.

పునర్వసు : పదవీ స్వీకారం, సీమంతం, పుంసవనం, ఉపనయనం, అన్నప్రాశన, నామక రణ, ఆభరణ ధారణ, కర్ణవేధ, గృహారంభం, ఉద్యోగం, ఔషధ సేవ.

పుష్యమి :యానం, ఉపదేశం, వాహనం, గృహకర్మలు, సీమంతం, నామకరణం, కృషి, చౌలం, గృహప్రవేశం, యాత్ర, భృత్యస్వీకారం, అస్త్రగ్రహణం, పట్టాభిషేకం, పూజారంభం, విద్యారంభం, నూతన ఆభరణ ధారణ, పశు సంగ్రహం, ఉపనయనం (వివాహానికి పనికి రాదు).

ఆశ్లేష :మాయ, అగ్నిప్రవేశం, యుద్ధ ప్రయాణం, అనృత ప్రసంగం, అస్త్ర వినోదం, వాదం, అభిచారక్రియ, నుయ్యి, తటాకం, మంత్ర స్వీకారం.

మఖ : వివాహం, వాపీకూప తటాకాదులు, వివిధసర్వ మంత్రాలు, గయాది పితృతర్పణాలు, కర్ణవేధ, ఉపనయనం.

పూ. ఫల్గుణి : మంత్ర ప్రయోగం, అగ్నికర్మ, అస్త్ర విద్యా భ్యాసం, వా పీకూప తటాక ప్రతి ష్ఠ, వృక్షస్థా పన, అక్షరా భ్యాసం, అభిఘాత కర్మ, శత్రు సంహారం.



ఉత్తర : దేవతా ప్రతిష్ఠ, వివిధ భూషణ ధారణ, కృషి, చౌలం, వివాహం, వేద శాస్త్రారంభం, బీజావాపనం, ఉపనయ నం, నాకరణం, చతుష్షష్టి కళాభ్యాసం, అన్నప్రాశన, రథారోహణం, సీమంతం, పుంసవనం, నూతన వస్త్రధారణ, దేవతా పూజ, వాపీకూప తటాకాదులు, ఉద్యోగా రంభం, వాస్తుకర్మలు.

హస్త :వివాహం, ఆభరణధారణ, చౌలం, సీమం తం, అక్షరాభ్యాసం, యాత్ర, ఉద్యోగం, నూతన వస్త్ర ధారణం, నూతనాలంకారం, ధాన్య సంగ్ర హణ, అన్నప్రాశన, గృహారంభం చేయవచ్చు. గృహప్రవేశం చేయరాదు.

చిత్త :చౌలం, ఉపనయనం, అన్నప్రాశన, నామకరణం, ఉద్యోగం, నాట్యారంభం, రథం, గుఱ్ఱం, ఏనుగుల శిక్షణలు, వైద్యం, అలంకరణలు, కర్ణవేధ, వ్యాపారం, గృహకర్మలు, వివాహం.

స్వాతి :గర్భాదానం, విద్యారంభం, కృషి, అన్నప్రాశన, బీజావాపనం, అలంకారధారణ, వనప్రతిష్ఠ, నాకరణం, ఉపనయనం, పుంసవనం, నృత్యారంభం, అక్షరాభ్యాసం, సంగీతారం భం, వివాహానికి చాలా మంచిది.

విశాఖ :బీజావాపం, కృషి ప్రయత్నం, తటాక, కూప, సేతు, పరిఘాది ప్రవేశం, దిగుడు బావులు, వృక్షస్థాపన, లతాది స్థాపన, నిర్మాణం.

అనూరాధ :గృహప్రవేశం, ఆభరణధారణ, ఉద్యోగం, యాత్ర, ద్రవ్య ప్రసంగం, విద్యాభ్యాసం, చౌలం, అన్నప్రాశన, నామకరణం, ఉపనయనం, వివాహం.

జ్యేష్ఠ : యుద్ధం, శస్త్రం, దహనం, కత్తి, ధనుస్సు, మంత్రగ్రహణ, దుష్ట కృత్యాలు, పశు విక్రయం, దాస దాసీ స్వీకారం, శుత్రవిజయం.

మూల :యాత్ర, వివాహం, యజ్ఞ యాగాదు లు, చౌలం, వైద్యం, వాపీ కూపాదులు, నామక రణం, గర్భాదానం, బీజావాపనం, తరుగు ల్మాది ప్రతిష్ఠ, ఉపనయనం, ఆభరణ ధారణ, విద్యారం భం, పుంసవనం.

పూర్వాషాఢ : వాపీ, కూప ప్రారంభం, ధనుర్విద్యాభ్యాసం, నిధి, ద్రవ్య ప్రసంగం, గణిత శాస్త్రం, పశుసంగ్రహం, వేదాంతశాస్త్రం, అభి చార కృత్యం, బీజావాపనం, హింసార్థక కర్మలు, ఋణ విమోచనం.

ఉత్తరాషాఢ:విద్యాభ్యాసం,అన్నప్రాశన, గృహకర్మలు, వాహనాలు, సీమంతం, నాకరణం, చౌలం, ఉద్యోగం, గర్భాదానం, దేవాగారం, ఆభరణం, ఉత్సవాలు, బీజావాపనం, వివాహాదులు.

శ్రవణం:విద్యాభ్యాసం, అలంకారం, గృహకర్మలు, అక్షరాభ్యాసం, అన్నప్రాశన, ప్రయాణం, కృషి, వైద్యం, చౌలం, ఉపనయనం, రాజ్యాభిషేకం, యజ్ఞయాగాదులు, కర్ణవేధనం, గర్భాదానం.

ధనిష్ఠ:ఉపనయనం, విద్యారంభం, యాత్ర, అలంకారం, వివాహం, పట్టాభిషేకం, అన్న ప్రాశన, వైద్యం, గృహకర్మలు, వాహనం, శాన్తి కర్మలు, పశుక్రయ విక్రయాలు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....

పుట్టిన తేదీ : ....

పుట్టిన సమయం : ....

పుట్టిన ఊరు (మండలం) : ....

ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha,
Plot.No: 185, M.C.H. NO.258/1/185,
siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City,
Hyderabad - 500 072.

8-1-2017 నుండి 14-1-2017 రాశిఫలం



మేషం: Aries (అశ్విని, భరణి, కృత్తిక - 1) : స్త్రీలతో ఉన్న పరిచయం వలన అల్లరిపాలు అవుతారు. మీ సంతానంలో ఒకరికి విదేశీ అవకాశం వస్తుంది. అవివాహితులకు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. తండ్రి నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. ఆధ్యాత్మిక ప్రసంగాల్లో పాల్గొంటారు.



వృషభం: Taurus (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2): దైవచింతన పెరుగుతుంది. దగ్గరి బంధువులతో విరోధం. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంగీత విద్వాంసులకు, పాటలు పాడేవారికి మంచి అవకాశాలు వస్తాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేసేవారికి వేతనాలు పెరిగి గుర్తింపు లభిస్తుంది.




మిధునం: Gemini (మృగశిర -3,4ఆత్మరక్షణకు ఉపయోగపడే విద్యలు నేర్చుకుంటారు. ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. స్పెక్యులేషన్ వ్యాపారస్తుల అంచనాలు నిజం అవుతాయి. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి.



కర్కాటకం: Cancer(పునర్వసు -4,స్థలపుత్ర సంబంధమైన వ్యధ, ఋణదాతలతో విరోధాలు, చర్మ సంబంధ వ్యాధులు బాధిస్తాయి. మీ బంధువులలో ఒకరికి ప్రమాదం జరుగుతుంది. విద్యార్థులు అనవసర విషయాల్లో పాల్గొని విద్యలో వెనకబడతారు.



సింహం: Leo (మఖ, పుబ్బ, ఉత్తర -1) శారీరక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. అజీర్ణం, వెన్ను నొప్పి, ఉష్ణ సంబంధ వ్యాధుల వలన బాధపడవలసి వస్తుంది. బంధుమిత్రులతో విరోధం తీవ్రస్థాయిలో వుంటుంది. సద్గురువును సందర్శిస్తారు.




కన్య: Virgo (ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2) దూరంలో ఉన్న ఒక ప్రముఖ పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. ఆధ్యాత్మిక బోధనలు వింటారు. గురువులు చెప్పిన విధంగా నడుచుకుంటారు. జీవితంలో ఒక గొప్ప మార్పుకు నాంది పలుకుతారు. ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలో శుభకార్యాలు జరిగే సూచనలున్నాయి.



తుల: Libra (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3) స్త్రీల కొరకు రహస్యంగా ధనం ఖర్చు చేస్తారు. రాజకీయ నాయకులకు చేదు అనుభవాలు ఎదురవుతాయి. కొన్ని బంధాలు త్రెంచుకోవాలన్నా వదలవు. ఇతరులకు మీరు ఇచ్చిన చెక్కులకు తగిన ధనం బ్యాంకులో వుండేవిధంగా జాగ్రత్తపడండి.



వృశ్చికం: Scorpio (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ) ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. భూములపై ఆదాయం లభిస్తుంది. స్త్రీలు, వ్యసనాల కొరకు ధనం ఖర్చు చేస్తారు. రహస్య కార్యకలాపాల్లో పాల్గొంటారు. గుప్త రోగాలు బయటపడతాయి. కోర్టు సమస్యలు వాయిదా పడతాయి.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1) వృత్తి వ్యవహారాల్లో వేగం పెంచుతారు. తొందరగా పనులు పూర్తిచేస్తారు. చిన్న విషయానికి కూడా కోపం, అసహనానికి గురవుతారు. ప్రజాసేవలో చురుగ్గా పాల్గొంటారు. శరీరానికి గాయాలు తగిలే అవకాశం ఉన్నది.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2): నూతన పదవీ లాభం. ప్రభుత్వం ద్వారా ధనలాభం. ప్రభుత్వం ద్వారా జరుగవలసిన పనులు పూర్తి అగును. రాజకీయ నాయకుల అండదండలు లభిస్తాయి. వృత్తిలో మార్పుకు, ట్రాన్స్‌ఫర్లకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



కుంభం: Aquarius (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3 భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. గృహనిర్మాణం, భూమి కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తారు. ఉద్యోగంలో పనిభారం అధికం అవుతుంది. వ్యాపార వ్యవహారాల్లో ఇతరుల జోక్యం వలన నష్టపోతారు.



మీనం: Pisces (పూర్వాభాద్ర -4, వారసత్వంగా రావలసిన చరస్థిరాస్తులు వస్తాయి. ఇన్సూరెన్సులు, చిట్‌ఫండ్స్ ద్వారా పెద్దమొత్తంలో ధనం చేతికి అందుతుంది. వ్యాపార అభివృద్ధికి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. పెద్దవారి నుండి సహాయసహకారాలు లభిస్తాయి.

నిద్రపోయి కలగన్నాను బ్రతుకంతా సుందరమని. మేలుకొని కనుగొన్నాను బ్రతుకు పెద్ద బాధ్యత అని. -గోథె

ఆలయం





శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దివ్య ధామాల్లో ప్రఖ్యాతి వహించిన ఆరు పడైవీడు క్షేత్రాల తరవాత అంతే స్థాయిలో ఏడవ పడైవీడుగా ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం – ఉత్తర స్వామిమలై. ఈ ఆలయం భారత దేశ రాజధాని అయిన హస్తినాపురంలో (అంటే ప్రస్తుత న్యూఢిల్లీలో) ఉన్నది. ఈ క్షేత్రంలో సుబ్రహ్మణ్యస్వామి వారు శ్రీ స్వామినాథ స్వామిగా కొలువబడతారు.

పడైవీడు క్షేత్రం మలై మందిర్

ఉత్తర స్వామిమలై తమిళనాడులోని ఆరు సుబ్రహ్మణ్య క్షేత్రాల్లో ఒకటైన స్వామిమలై క్షేత్ర నమూనాలో నిర్మించబడినది. ఈ ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామి వారు, కర్పగ వినాయగర్, మీనాక్షీ అమ్మవారు, సుందరేశ్వర స్వామి వార్లు, ఇతర పరివార దేవతలు కొలువై ఉన్నారు. ఈ క్షేత్రాన్ని సహస్రార క్షేత్రంగా కొలుస్తారు. సుబ్రహ్మణ్యుని ఆరు పడైవీడు క్షేత్రాలు మన శరీ రంలో ఆరు చక్రములకు (షట్చక్రములు) ప్రతీకగా పెద్దలు చెప్తారు. అవి వరుసగా...

1. తిరుచెందూర్ – మూలాధార చక్రం.
2. తిరుప్పరంకుండ్రం – స్వాధిష్ఠాన చక్రం.
3. స్వామిమలై – మణిపూరక చక్రం.
4. పళని – అనాహత చక్రం.
5. పళముదిర్చొళై – విశుద్ధి చక్రం.
6. తిరుత్తణి – ఆజ్ఞా చక్రం.

వీటితో పాటు... ఉత్తర స్వామి మలై (సహస్రార చక్రం) ఏడవదిగా ప్రసిద్ధిగాంచింది. ఆరు చక్రాలతో పాటు, బ్రహ్మరంధ్ర స్థానం అయిన సహస్రార చక్రంగా ఈ ఉత్తర స్వామి మలై క్షేత్రం అని గురువులు, పెద్దలు నిర్ధారించారు. అందుకే ఈ ఉత్తర స్వామిమలైని సహస్రార క్షేత్రం అంటారు (ఇక్కడ ఆలయంలో జరిగే ప్రతీ పూజా, ఉత్సవాలు అన్నిటా సంకల్పంలో, భరత ఖండే, ఇంద్రప్రస్థ నగరే, గురుగ్రామే, సహస్రార క్షేత్రే... అని ఇక్కడ అర్చకులు చదువుతారు).


ఇక్కడ సుబ్రహ్మణ్య స్వామి వారి గర్భగుడి 90 అడుగుల ఎత్తు ఉన్న కొండ మీద ఉంటుంది. తమిళ భాషలో కొండని మలై అంటారు. కాబట్టే, ఈ క్షేత్రం 'మలై మందిర్' అనే పేరుతో ప్రసిద్ధి చెందినది. ఇక్కడ మరో ప్రత్యేకత ఏమిటంటే, కరచరణాదులతో ఉన్న భగవంతుని మూర్తిని సాధారణంగా బ్రహ్మస్థానం లోనూ, లేదా గర్భగుడి మధ్యలోనూ ప్రతిష్ఠ చేయరు. కానీ, ఇక్కడ ప్రత్యేకత సుబ్రహ్మణ్య స్వామి వారి మూల విగ్రహ మూర్తిని బ్రహ్మస్థానంలో ప్రతిష్ఠ చేశారు.

క్షేత్ర ఆవిర్భావం...

1940వ దశకంలో ఢిల్లీ నగరంలో దక్షిణ భారతీయులు తక్కువగా ఉండేవారు. ఆ సమ యంలో స్వామినాథ స్వామి వారి యొక్క ఒక మహా భక్తుడు ఉండేవారు. వారికి భగవాన్ రమణ మహర్షి స్వయంగా పచ్చతో తయారు చేసిన స్వామినాథ స్వామి వారి మూర్తిని బహూకరించారు. వీరు ఆ మూర్తిని ఎంతో భక్తిశ్రద్ధలతో రోజూ పూజించేవారు. ప్రతీ ఏటా కార్తీక మాసంలో తమిళులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరిపే స్కంద షష్ఠి ఉత్సవాలను ఈ భక్తుడు కూడా జరిపేవారు. వీరు మొదటగా 1943లో స్వామినాథ స్వామి వారి మూర్తిని సకల జనులూ దర్శించేవిధంగా, స్కంద షష్ఠి ఉత్సవాలు జరపడం ప్రారంభించారు. నెమ్మదిగా ప్రతీ సంవత్సరం స్కంద షష్ఠి ఉత్సవాలలో పాల్గొనే భక్తుల సంఖ్య వేలలోకి చేరింది. స్వామివారికి ఒక ప్రత్యేక ఆలయం నిర్మించవలసిన తరుణం ఆసన్నమయింది.

భక్తులందరూ1961లో స్వామినాథ స్వామి ఆలయం కోసం ఒక ఎత్తైన స్థలం వెదకడం ఆరంభించారు. అయితే, కారుణ్యమూర్తి అయిన సుబ్రహ్మణ్యుడు ఆయన మందిరం యొక్క స్థలం ఎక్కడ ఉండాలో వారే ఒక భక్తుని స్వప్నంలో కనిపించి తెలియజేశారు. స్వామి ఎంచుకున్న స్థలం, ఢిల్లీ నగరంలోనే వసంత గ్రామం అనే చోట, దట్టమైన రేగిచెట్ల నడుమ ఉన్న ఒక చిన్న కొండ. ప్రస్తుతం ఈ వసంత గ్రామాన్నే 'వసంత్ విహార్'గా పిలుస్తారు. స్వామి వారే స్థల నిర్ణయం చేశాక, ఇక తిరుగు ఉంటుందా... ఆ తరువాత భారత ప్రభుత్వ పురాతత్వ శాఖ వారు ఈ కొండ ఉన్న స్థలాన్ని ఆధ్యాత్మిక/ధార్మిక స్థలంగా అనువైనది అని అనుమతి మంజూరు చేశారు. అప్పట్లో (1961) శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారు ప్రధానిగా ఉన్న రోజులు. వారి ప్రభు త్వం వసంత విహార్ లోని ఈ కొండ ఉన్న స్థలాన్ని 21,000 రూపాయల ధరకు ఆలయ నిర్మాణం కోసం కేటాయించారు.

అంతటా సీసి కెమెరాలున్నాయ్ జాగ్రత్త !



మన జన్మను మనమే ఎంచుకుంటాం.ఎలా పుట్టాలి,ఎవరి కడుపున పుట్టాలి, ఏ పరిస్థితితిలో పుట్టాలి, ఆడగానా...మగగానా, ఇవన్నీ మన నిర్ణయాలే.మరి మన నిర్ణయాలో అయినప్పుడు మనం సంతోషకరమైన జీవితాన్ని మాత్రమే ఎంచుకోవచ్చు కదా, ఎందుకు కష్టాలను దుఃఖాలను ఎంపిక చేసుకున్నాము అని ప్రశ్న తలెత్తుతుంది.

